




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 102 | కర్నూలు | బుధవారం 07 మే 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# దేవాలయాల్లో వరుస ఘటనలు

## భక్తులు ప్రశాంతంగా దర్శించుకునే ఏర్పాట్లు

## అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు



అమరావతి,మే6(శ్రీచక్ర.) : ఇటీవలి వరుస ఘటనల నేపథ్యంలో సచివాలయంలో దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు .వివిధ దేవాలయాల్లో జరిగిన దుర్ఘటనలపై చర్చించారు. భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శనం, ఉత్సవాల సమయంలో రద్దీ నియంత్రణ ఏర్పాట్ల పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమల తిరుపతి, సింహాచలం సంఘటనలపై ఇప్పటికే అధికారులపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సింహచలం ఘటనకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది. ఇటీవల విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అపశృతి చోటు-చేసుకున్న విషయం తెలిసిందే. ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని సిమెంట్ గోడ కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనికి బాధ్యులు ఎవరన్న దానిపై ఐఏఎస్ అధికారి సురేష్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించారు. విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో సింహాచలం ఘటనా స్థలంకు వెళ్లి పరిశీలించి త్రిసభ్య కమిటీ-.. మొత్తం 19 మందిని విచారించి ఈ ఘటనకు బాధ్యులెవరో తేల్చి.. మొత్తం ఆరు పేజీలతో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. వెంటనే యాక్షన్‌లోకి దిగిన ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది.

# సచివాలయంలో కలాం విగ్రహావిష్కరణ

అమరావతి,మే6(శ్రీచక్ర.): ఏపీ సచివాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఆవిష్కరించారు. వైబ్రాంట్స్ ఆఫ్ కలాం సంస్థ తయారు చేసిన విగ్రహాల్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూలై 27న అబ్దుల్ కలాం వర్ధంతి రోజున ఈ విగ్రహాలను ఉమ్మడి 13 జిల్లాల్లో ఆవిష్కరించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోమొత్తం 25 కలాం విగ్రహాలను ఆవిష్కరించాలని భావిస్తున్నామని ఈ సందర్భంగా వైబ్రాంట్స్ ఆఫ్ కలాం ప్రతినిధి విజయ్ తెలిపారు.సుప్రీం కోర్టు



మార్గదర్శకాలకు అనుగుణంగా 20 అడుగుల అబ్దుల్ కలాం విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు స్ఫూర్తిని ఇచ్చేలా ఈ విగ్రహాల ఏర్పాటు ఉంటుందని విజయ్ పేర్కొన్నారు.

# బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చారిత్రకం: మోదీ

న్యూఢిల్లీ: (శ్రీచక్ర.)భారత్-బ్రిటన్ దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం ఒప్పందం కుదిరింది. ఇరుదేశాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ వాణిజ్య ఒప్పందంపై అవగాహన కుదిరినట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. ఇది చారిత్రక ఒప్పందమని హర్షం వ్యక్తం చేశారు.''భారత్, బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం విజయవంతంగా కుదిరింది. ఈ ఒప్పందం ఉభయదేశాలకు ప్రయోజనకరం. ఇదొక చారిత్ర మైలురాయి. ఇది ఇరుదేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకుంది. వాణిజ్యం, పెట్టుబడులు, వృద్ధి, ఉద్యోగాలను కల్పన, ఆవిష్కరణలను మరింతగా పాదుకొలుపుతుంది. త్వరలోనే బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్‌కు భారత్‌లో ఆహ్వానం పలికేందుకు ఎదురుచూస్తున్నా" అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.కాగా, భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడానికి మూడేళ్ల పట్టింది. మోదీ, బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ అక్టోబర్ 2022 నాటికి దీనిపై ఒక ముగింపునకు రావాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. అప్పట్నించి పలుమార్లు సంప్రదింపులు జరిగాయి. ఆల్కహాల్, ఆటోమొబైల్స్‌పై సుంకాలు సహా సహా పలు అంశాలపై భిన్నాభిప్రాయాలు, యూకే రాజకీయ పరిణామాలతో జాప్యం జరుగుతూ వచ్చింది.




# కొత్త రేషన్ కార్డుల జారీకి నేటి నుంచి దరఖాస్తులు

## క్యూఆర్ కోడ్‌తో కొత్త కార్డుల జారీ

## మార్పులు,చేర్పులకు కూడా అవకాశం: నాదెండ్ల

అమరావతి,మే 6(శ్రీచక్ర.) : రాష్ట్రంలో మే 7నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీకి దరఖాస్తులు స్వీకరిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కొత్త కార్డులు జారీ, రేషన్‌కార్డు స్ప్లిట్, కొత్త సభ్యుల చేరిక, చిరునామా మార్పులు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రేషన్‌కార్డుల్లో మార్పుల కోసం 3.28లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్‌కార్డును జారీ చేస్తామని చెప్పారు. ఇందులో కుటుంబసభ్యుల పేర్లు చక్కగా కనిపించేలా ఉంటుందని అన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కనిపిస్తాయని చెప్పారు. దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఈ కార్డు వెసులుబాటు కల్పిస్తుంది. నెలరోజులపాటు ఈ రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి



పౌరులు తమ వివరాలు తెలుసుకోవచ్చు. జూన్ నుంచే స్మార్ట్ కార్డులు జారీ అవుతాయి. ప్రస్తుతం 95 శాతం మేర ఈ కేవైసీ పూర్తి అయింది. ఈకేవైసీ పూర్తి అయిన వారు కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ నెల 12 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు 1.50 కోట్ల మందికి దీపం పథకం ద్వారా లబ్ధి కలిగిందన్నారు. పాఠశాలలకు 25 కేజీల ఫైన్ క్వాలిటీ రైస్ ఈ ఏడాది నుంచి సరఫరా చేయబోతున్నామని వెల్లడించారు. రేషన్ కార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సరెండర్ చేసేందుకు అవకాశం ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వేరే ప్రాంతానికి వలస వెళితే రేషన్ కార్డులను సరెండర్ చేయొచ్చని సూచించారు. ఇక, కొత్త రేషన్ కార్డులని స్మార్ట్ కార్డు తరహాలో ఇస్తున్నాం అని తేల్చి చెప్పారు. కొత్త డిజైన్ చేసి రేషన్ కార్డు ఇస్తున్నాం.. అని మనోహర్ పేర్కొన్నారు.అయితే, గ్రామ వార్డ్ సచివాలయంలో కొత్త రేషన్ కార్డు కోసం వివరాలు నమోదు చేసుకోవాలి అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల చెప్పారు. జూన్ లో అందరికి కొత్త రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. తడిసిన ధాన్యం ఖచ్చితంగా కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్రం కొత్త పథకం..

## రూ.1.5 లక్షల వరకూ ఉచిత వైద్యం..

న్యూఢిల్లీ: రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కొత్త పథకం ఉపశమనం కలిగించనుంది. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఈ పథకం కింద బాధితుడు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఏదైనా గుర్తింపు పొందిన ఆసుపత్రిలో గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు. ఈ పథకం ఎప్పటి నుంచి మే 5, 2025 సోమవారం నుంచే అమల్లోకి వచ్చినట్టు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ పథకానికి 'క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' గా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేసింది.రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఎవరైనా మోటారు వాహనం వల్ల రోడ్డు ప్రమాదానికి గురైతే, ఈ పథకం కింద దేశంలోని ఏ ప్రాంతంలోనైనా వారికి ఉచిత చికిత్స లభిస్తుంది . ప్రమాద బాధితుడు ప్రభుత్వ లేదా నియమిత ఆసుపత్రులలో ఉచితంగా చికిత్స పొందవచ్చు. డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు.ఈ పథకం కింద, బాధితుడికి ప్రమాదం జరిగిన తేదీ నుంచి తదుపరి ఏడు రోజుల వరకూ గరిష్ఠంగా రూ. 1,50,000 వరకు ఉచిత చికిత్స అందుతుంది. ప్రభుత్వం "నియమించిన" ఆసుపత్రులలో మాత్రమే ఈ సౌకర్యం పూర్తిగా వర్తిస్తుంది. ఒక నివేదిక ప్రకారం, ఈ పథకాన్ని అమలు చేయడానికి జాతీయ ఆరోగ్య అథారిటీ (ఔఊం) రాష్ట్ర పోలీసులు, ఆసుపత్రులు, రాష్ట్ర ఆరోగ్య సంస్థతో కలిసి పనిచేస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు.

# వైద్యులపై హెల్త్ మినిస్టర్‌కు ఫిర్యాదు.. విచారణకు ఆదేశం

అమరావతి,మే 06(శ్రీచక్ర.): జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఆ జాబితాలో వైద్య ఆరోగ్య శాఖ సైతం ఉంది. ఆ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న రోగిని పట్టించుకోకుండా.. ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసేందుకు వెళ్లిన ఇద్దరు ప్రభుత్వ వైద్యులపై శాఖ పరమైన సమగ్ర విచారణకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ మంగళవారం ఉన్నతాధికారులను ఆదేశించారు. 2022లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని జంగారెడ్డిగూడెం



ఏరియా ఆసుపత్రిలో సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం.చక్రధర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ (అనస్థీషియా) డాక్టర్ ఎస్.రాకేష్ విధులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో.. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న ఓ రోగిని సదరు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకు వచ్చారు. అతడికి చికిత్స చేయకుండా.. అదే సమయంలో ప్రైవేట్ ఆసుపత్రిలో ఒక రోగికి ఈ వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించారు.అయితే ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందిన రోగి.. కొద్ది రోజుల తర్వాత మరణించాడు. దీంతో అతడి కుటుంబ సభ్యులు.. ఈ ఇద్దరి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మరణించారని ఆరోపించారు. ఆ క్రమంలో ఈ విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను కలిసి వారు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఇద్దరు వైద్యులు.. ఈ ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు లిఖిత పూర్వకంగా వివరణ ఇచ్చి.. క్షమాపణలు కోరారు.

# రాజధాని అమరావతిలో భూ కేటాయింపులపై కీలక నిర్ణయం

అమరావతి, మే 05(శ్రీచక్ర.): గెజిటెడ్ అధికారుల నివాస భవనాలను రూ. 514 కోట్లతో నిర్మాణం చేపడతామని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. వాటిలో అదనపు మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 194 కోట్లు మంజూరు చేసేందుకు సీఆర్డీఏ అనుమతి ఇచ్చిందన్నారు. తొమ్మిది టవర్లలో నాన్ గెజిటెడ్ అధికారుల నివాసాలు, మౌలిక సదుపాయాలకు అనుమతి సైతం ఇచ్చిందని తెలిపారు. మంగళవారం జరిగిన సీఆర్డీయే 47వ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అంతకు ముందు జీవోఎం కూడా సమావేశమై.. రాజధానిలో భూ కేటాయింపులపై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందుకు సంబంధించిన వివరాలను మంత్రి పి నారాయణ వెల్లడించారు. రూ. 517 కోట్లతో టెండర్లకు అనుమతి ఇచ్చిందని చెప్పారు. మొత్తంగా రూ. 1732. 31 కోట్లకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అలాగే 190 ఏంఎల్డీల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 568. 57 కోట్లతో టెండర్ పిలిచామన్నారు. 15 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అందుకు రూ. 494 కోట్లతో పనులు చేపట్టేందుకు అనుమతి ఇచ్చిందన్నారు. ఇక 3. 5 కిలోమీటర్ల ఈ3 రోడ్డు ఎలివేటెడ్ రోడ్డుకు సైతం అనుమతి ఇచ్చిందని ఆయన వివరించారు.ఈ 15,13 రహదారులను జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. వీటిని రూ.70,



రూ.387 కోట్లలో చేపట్టేందుకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. జీవోఎంలోనూ వివిధ సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అయితే లా యూనివర్సిటీకి 50 ఎకరాలు.. క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు.. బసవ తారకం ఆస్పత్రికి అదనంగా మెడికల్ కాలేజీకి 6 ఎకరాలు కేటాయింపులు చేయాలని నిర్ణయించామని చెప్పారు.గతంలో ఈ సంస్థకు 15 ఎకరాలు కేటాయింపు జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆదాయపు పన్ను శాఖకు 0.78 ఎకరాలు, రెడ్ క్రాస్ సొసైటీకి 0.78, కోస్టల్ బ్యాంకుకు 0. 40 ఎకరాల కేటాయించామన్నారు.

శ్రీచక్ర

బుధవారం 07 మే 2025

# సంపాదకీయం

## ముప్పేట దాడికి రెడీ అవుతున్న భారత్

భారత్ పాకిస్తాన్‌ల మధ్య ఉన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రాల్లో మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. హోం మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఆదేశాల ప్రకారం మే 7, 2025న ప్రజా రక్షణ కోసం సమర్థవంతంగా మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని ఆదేశించింది.హల్గామ్‌లో దాడి చేసిన వారి దాక్కున్న ప్రదేశాలు బయటపడ్డాయి. ఉగ్రవాదుల కోసం అన్వేషణ ఇప్పుడు 54 మార్గాలపై దృష్టి సారించింది. బైసరన్ లోయ నుండి 54 మార్గాలు వేర్వేరు దిశల్లో వెళ్తాయి. ఈ మార్గాల్లో కొన్ని దట్టమైన అడవులు, పర్వతాల వైపు పైకి వెళ్తాయి. మరికొన్ని మార్గాలు మైదానాలలో క్రిందికి వెళ్తాయి. ఈ మార్గాలు కాశ్మీర్‌లోని వివిధ ప్రాంతాలకు అనుసంధానించబడి ఉన్నాయిఈ అటవీ రహదారులలో సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూ కాశ్మీర్ పోలీసుల భారీ ఆపరేషన్ జరుగుతోంది. ఇప్పటికే చాలా మంది ఓవర్ గ్రౌండ్ వర్కర్లను అరెస్టు చేశారు. భద్రతా దళాలు వారిని శోధన కార్యకలాపాల కోసం అడవులకు తీసుకెళ్తున్నాయి. అనేక చోట్ల దాక్కున్న ప్రదేశాలు కూడా కనుగొన్నారు. కానీ చాలా కాలంగా వాటిలో ఎవరూ నివసించడంలేదు. మూలాల ప్రకారం, ఉగ్రవాదులు ప్రస్తుతం అడవిలోని ఒక రహస్య ప్రదేశంలో దాక్కున్నట్లు తెలుస్తోందిఇప్పటివరకు, కేవలం ముగ్గురు ఉగ్రవాదులు మాత్రమే పహల్గామ్ కాల్పుల్లో పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. మిగిలిన కొంతమంది ఉగ్రవాదులు వెనుక నుండి సహకరించినట్లు భావిస్తున్నారు. ఉగ్రవాద దాడికి ముందు, పర్యాటక ప్రదేశాలపై రెక్కీ నిర్వహించిన దుండగులు, అదును చూసి కాల్పులకు తెగబడినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. కాగా, పహల్గామ్‌లో వివిధ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. ఇక్కడి వచ్చే వారే లక్ష్యంగా దాడికి పాల్పడ్డారు ఉగ్రవాదులు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో నిరాయుధులైన ప్రజలు లక్ష్యంగా చేసుకున్నారు. ఆయుధాలు ధరించిన ఉగ్రవాదులు ప్రజలను వారి మతం గురించి అడిగిన తర్వాత చంపారు. ఈ దాడిలో, 26 మంది అమాయకులైన పర్యాటకులను పొట్టనబెట్టుకున్నారు. ఈ ఉగ్రవాద దాడి తర్వాత, భారతదేశం పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకుంది.దీంతో పాటు, ఉగ్రవాద నిర్మూలన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేస్తోంది. గతంలో అరెస్టు చేసిన ఓవర్ గ్రౌండ్ వర్కర్లను ఎన్ ఐఏ విచారించి, ఆధారాలను సేకరిస్తోంది. ఇదిలావుంటే, ఇప్పటికే ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. టీఆర్ ఎఫ్ అనేది లష్కరే తోయిబా అనుబంధ సంస్థ. మరో వైపు జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి అనంతరం ఏర్పడిన ఉద్రిక్తల మధ్య భారత్ కు ప్రపంచదేశాల సపోర్టు లభిస్తోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పహల్గామ్ ఉగ్రవాద దాడిని "హీనమైన చర్య"గా కఠినంగా ఖండించారు. ఈ దాడి బాధ్యులైన వారిని శిక్షించి తీరాలని అన్నారు. వ్లాదిమిర్ పుతిన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సోమవారం ఫోన్ చేశారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాద దాడిపై దర్యాప్తులో రష్యా, చైనా ప్రమేయం ఉండాలని పాకిస్తాన్ కోరుకుంది. అయితే అనూహ్యంగా రష్యా భారత్ కు మద్దతు పలికింది. ఫోన్ కాల్‌లో భారతదేశాన్ని సందర్శించాలని ప్రధాని మోడీ ఇచ్చిన ఆహ్వానాన్ని అధ్యక్షుడు పుతిన్ అంగీకరించారు. ఈ విషయానని అధ్యక్ష అధ్యక్ష భవనం క్రెమ్లిన్ తెలిపింది. రష్యా, భారతదేశం మధ్య సంబంధాలు డైనమిక్‌గా అభివృద్ధి చెందుతున్నాయని ఇద్దరు నాయకులు నొక్కి చెప్పారని క్రెమ్లిన్ తెలిపింది. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్ అత్యవసర అభ్యర్థన తర్వాత ఐరా భద్రతా మండలి సోమవారం రహస్య సంప్రదింపులు జరపనుంది. ఈ సమావేశం ఉద్రిక్తతలను తగ్గించడంలో సహాయపడుతుందని ప్రస్తుతంకి అధ్యక్షత వహిస్తున్న గ్రీస్ భావిస్తున్నారు ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండిస్తూనే, పెరుగుతున్న ప్రాంతీయ ఆందోళనలను, భారతదేశం ఆగ్రహాన్ని ఐక్యరాజ్య సమితి పరిగణనలోకి తీసుకోవాల్సింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి లష్కర్–ఎ–తోయిబాతో సంబంధం ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పొందినట్లు ప్రకటించింది. తర్వాత దీనిని ఖండించింది. ఈ దాడి తర్వాత భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. భారత్ ఇండస్ వాటర్స్ ఒప్పందాన్ని రద్దు చేయడం, అట్టారీ సరిహద్దు వాణిజ్యాన్ని నిలిపివేయడం, మరియు దౌత్య సంబంధాలను తగ్గించడం వంటి చర్యలు తీసుకుంది. పాకిస్థాన్ ఈ ఉద్రిక్తతలను చర్చించడానికి ఒక అత్యవసర క్లోజ్డ్–డోర్ సమావేశాన్ని కోరింది భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు, ముఖ్యంగా పహల్గామ్ దాడి , దాని తర్వాత భారత్ తీసుకున్న చర్యలు, వీటిలో ఇండస్ వాటర్స్ ఒప్పందం రద్దు మరియు సరిహద్దు వాణిజ్య నిలిపివేత వంటివి చర్చకు వచ్చే అవకాశంఉంది. భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలు. చైనా, ఫ్రాన్స్, రష్యా, యూకే, యూఎస్ శాశ్వతసభ్య దేశాలు. పాకిస్థాన్ యూఎన్ రిప్రజెంటేటివ్ అసిమ్ ఇఫ్తికర్ అహ్మద్ పహల్గామ్ దాడిలో తమ ప్రమేయం లేదని ఖండిస్తూ, "తటస్థ దర్యాప్తు" కోసం పిలుపునిచ్చారు. భారత్ విదేశాంగ మంత్రి మిగిలిన భద్రతా మండలి సభ్య దేశాలతో సంప్రదింపులు జరిపారు. "ప్రచారం" కోసం దుర్వినియోగం చేస్తోందని ఆరోపించింది. భారత్ రష్యా, ఫ్రాన్స్, యూఎస్, యూకే, దక్షిణ కొరియా వంటి దేశాల నుండి మద్దతు కోరింది. ఎలాగోలా భారత్ తీసుకునే చర్యల నుంచి బయటపడాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తోంది.

# కౌలు రైతులకి విరివిగా రుణాలను అందించాలి

**పిఎంజెజెబివై, పి.ఎం ఎస్ ఎస్ వై, బీమా పథకాలలో ప్రతి ఒక్కరూ నమోదు అయ్యేలా చూడాలి.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**







భీమవరం మే 6, ( శ్రీ చక్ర)మంగళవారం జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో బ్యాంకర్ల సమావేశం (జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం మరియు జిల్లాస్థాయి సమీక్ష కమిటీ సమావేశం) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలులో బ్యాంకులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పథకాల లక్ష్యసాధనకు ప్రతి బ్యాంకు తమవంతు సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా అర్హత కలిగిన కౌలు రైతులందరికీ రుణాల మంజూరుకు బ్యాంకర్లను ఆదేశించారు. విద్య, గృహ రుణాలను అందించేందుకు బ్యాంకర్లు మరింత శ్రద్ధ చూపాలి అన్నారు. విద్య, గృహ రుణాల మంజూరుకు సంబంధించి లబ్ధిదారులకు సరైన అవగాహన లేకపోవడం వల్ల ప్రైవేటు బ్యాంకులను ఆశ్రయిస్తున్నారని, రుణాల మంజూరుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సత్వరమే రుణాలు అందించి పథకం విజయవంతం అయ్యేందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి స్వస్థ్య సురక్ష యోజన పథకాలకు విస్తృత ప్రచారం కల్పించాలని, ఈ బీమా పథకాలు కింద నమోదైనవారు ఎవరైనా ప్రమాదానికి గురైతే వచ్చే బీమా పరిహారం ఆ కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎన్నో పేద కుటుంబాలు అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటువంటి సమయంలో ఇటువంటి పథకాలు ఆసరాగా నిలుస్తాయన్నారు. పిఎంజెజెబివై ప్రీమియం రూ.436/–, పిఎం ఎస్.ఎస్.వై ప్రీమియం రూ.20/– చెల్లించాల్సి ఉంటుందని, ఒక్కొక్క స్కీంకు రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా పొందవచ్చు అన్నారు. పీఎం స్వనిధి పథకం కింద వీధి వ్యాపారులకు, చిరు వ్యాపారులకు రుణాలు అందించేందుకు బ్యాంకర్స్ శ్రద్ధ చూపాలన్నారు. వీవర్స్ ముద్ర కింద తీసుకున్న రుణాలను పూర్తిగా చెల్లించిన వారికి సబ్సిడీ విడుదల కాలేదని ఈ విషయమే బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ఆయా బ్యాంకుల్లో నిర్దేశించిన కార్యక్రమాన్ని విధిగా చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్.సి కార్పొరేషన్, బి.సి కార్పొరేషన్, మైనారిటీ కార్పొరేషన్ లకు సంబంధించి విడుదలైన మొత్తం, రుణాలకు మంజూరుకు చర్యలను వివరించారు. పీఎం స్వనిధి పథకం కింద 13,605 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా, 13,075 మంది లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే పీఎం సూర్యఘర్ పథకం కింద14,577 మంది రిజిస్టర్ చేసుకోగా 1,742 మంది లబ్ధిదారులకు రుణాలను మంజూరు జరిగిందని తెలిపారు.సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్ర ప్రసాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ సంగీత కుమారి, నాబార్డ్ ప్రతినిధి నిష్యంత్, ఆర్బిఐ ప్రతినిధి రామకృష్ణ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ నిపుణులచే, జిల్లా పోలీసు అధికారులకు "ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్" పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహణ...

**నేరస్తుల గుర్తింపు మరియు నేర నిరూపణకు సాక్ష్యాధారాల సేకరణ, సంరక్షణ మరియు విశ్లేషణ ఎంతో కీలకం.........**

**త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయడానికి, నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చేయడానికి దర్యాప్తు అధికారులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి......:– జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ,**







భీమవరం మే 6 (శ్రీ చక్ర )నేరం చేసిన నిందితులు నేర స్థలంలో వదిలిన భౌతిక సాక్షాధారాలను సేకరించే సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో సాక్ష్యాలను సేకరించే విధానం వంటి పలు అంశాలపై ప్రతీ పోలీసు అధికారి మంచి నైపుణ్యం కలిగి ఉండాలనే ప్రధాన ఉద్దేశ్యంతో రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్త ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఫోరెన్సిక్ వీక్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లాలోని ఎస్సై స్థాయి నుండి డీఎస్పీ స్థాయి వరకు ఉన్న దర్యాప్తు పోలీస్ అధికారులకు "ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్" పై ప్రముఖ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ( ఎఫ్ ఎస్ ఎల్ ) నిపుణులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో సంఘటనా స్థలంలో నార్కోటిక్స్, మత్తు పదార్థాలు, వివిధ రకాల ప్రాణాంతకమైన విషాలు, డిఎన్ఏ, రక్త నమూనాలు, మానవ అవయవాలకు సంబంధించిన సాక్షాల సేకరణ, సైబర్ నేరాలలో పాటించవలసిన అంశాలు, ఆడియో, వీడియో, ముఖ్యమైన పత్రాల సేకరణలో పాటించవలసిన మెలకువలు గురించి తెలిపారు. సేకరించిన సాక్షాధారాలను ఏ విధంగా భద్రపరచాలి, భద్రపరిచిన వాటిని ఫారెన్సిక్ ల్యాబ్ లకు పంపే సమయంలో ఎలా ప్యాకింగ్ చేయాలి. ఆ ఆధారాల ద్వారా ఎలాంటి సమాచారం కోరుకుంటున్నమో ఎలా తెలియజేయాలి వంటి అంశాలను గూర్చి విపులంగా వివరించారు. సాక్షాల సేకరణలో చేయకూడని పొరపాట్లు గురించి విపులంగా విశదీకరించారు.నిపుణులు తెలియజేసిన అంశాలకు గురించి, పోలీస్ అధికారులు వారికున్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు , భీమవరం సబ్ డివిజన్ డిఎస్పీ ఆర్.జయసూర్య నరసాపురం సబ్ డివిజన్ డిఎస్పీ జి.శ్రీ వేద , తాడేపల్లి గూడెం సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ డి.విశ్వనాథ్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు గారు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీ దేశంశెట్టి వెంకటేశ్వరరావు , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మదున్నీషా , జిల్లా వ్యాప్తంగా ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు


# తమను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి.





కాజులూరు,మే 6 (శ్రీచక్ర)వైద్య శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎం లు, సూపర్వైజర్లను కించపరిచే విధంగా అవమానం పరిన ఎం ఎల్ హెచ్ పి ,సి హెచ్ ఓ లపై చర్యలు తీసుకోవాలని గొల్లపాలెం పీహెచ్‌ఈ వద్ద ఏఎన్ఎం లు సూపర్వైజర్ లు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పిహెచ్ డాక్టర్లు సౌజన్య, శ్రేయ లకు అందజేశారు. ఈ మేరకు మంగళవారం ఉమెన్‌హెల్త్ ఎంప్లాయిస్ అషోసియేషన్ తరపున గొల్లపాలెం పిహెచ్ సి పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎం లు, సూపర్వైజర్లు అందజేశారు. వైద్యాధికారులకు లోబడి పనిచేస్తున్న ఏఎన్ఎంలను సూపర్వైజర్లను ఏబిసిడిలు రాని వారికి పెద్ద మొత్తంలో జీతాలు ఇవ్వడం అవసరమా అంటూ కించపరచడం క్రమశిక్షణ రాహిత్యమేనని దీనిని సహించబోమని ఆ వ్యాఖ్యలకు తమ మనోభావాలు దెబ్బతిన్నాయని, తమను కించపరిచిన ఎం ఎల్ హెచ్ పి ,సి హెచ్ ఓ లపై చర్యలు తీసుకోవాలని సందర్భంగా డిమాండ్ చేశారు. అలా చేయనీ ఎడల రాష్ట్ర వ్యాప్తంగా ఉమెన్ హెల్త్ అసోసియేషన్ తరపున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# బీసీ సంఘాల పోరాట ఫలితమే కులగణన...!

## రాష్ట్ర బీసీ వెల్ఫేర్ జేఏసీ నాయకులుఅభినందన,కృతజ్ఞతలు.







రామచంద్రపురం,మే 6(శ్రీచక్ర)కులగణన పై ప్రకటన జాతీయ స్థాయిలో నిబద్ధత గల బీసీ సంఘాల పోరాట ఫలితమేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ జేఏసి అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు, ఉపాధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కార్యదర్శి పాలిక వేణుబాబులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈసారి జరగనున్న జనగణనలో కుల గణన సర్వే కూడా చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని వారు తెలిపారు. బీసీ ప్రజల మనోభావాలను పరిగణలో తీసుకున్న ప్రధానమంత్రిని వీరు ఈ సందర్భంగా అభినందించారు. దేశంలో ప్రతి రాజకీయ పార్టీ దీనిని సమర్థించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వీరు తెలియజేశారు. కులగణన అంటే జనాభాలో ఏ ఏ కులాలు ఎంత శాతం ఉన్నాయని విషయం మాత్రమే కాకుండా ఆయా కులాల యొక్క ఆర్థిక ,సామాజిక , రాజకీయ, విద్య,ఉద్యోగ, ఉపాధి వంటి అన్ని అంశాల స్థితిగతులపై సమగ్ర నివేదిక రూపొందించాలని వారు కోరారు. దేశంలో కులగణన ప్రధాన లక్ష్యం ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగం, ఉపాధి వంటి అంశాలలో సమాన అవకాశాలు కల్పించడమేనని వారు స్పష్టం చేశారు.ప్రభుత్వ ఉద్యోగాల కల్పన, అనేక సంక్షేమ పథకాల వంటి అంశాలు అమలులో కులాల వివరాలదే కీలక పాత్ర అని వారు తెలిపారు. 80 కి పైగా మతాలు, 3 వేలకు పైగా కులాలు, 25 వేలకు పైగా ఉప కులాలు, 4 లక్షలకు పైగా కులాల పేర్లు విభిన్న జాతులు, విభిన్న సంస్కృతుల, సంప్రదాయాల సమాహారం భారతదేశం అని దీనిలో 60 శాతం పైగా బీసీలు ఉన్నారని వారు ప్రస్తావించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రానున్న రోజుల్లో చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసే అంశంపై కేంద్ర ప్రభుత్వం వారు నిర్ణయం తీసుకుంటారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న జనాభా లెక్కల్లో భాగంగా కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక అనేక బీసీ సంఘాల పాత్ర ఉందని తెలియజేశారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం రావడానికి చిత్తశుద్ధితో సహకరించిన ప్రతి ఒక్క బీసీ సంఘానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీ కులగననకు అంగీకారం తెలిపిన రేవంత్ రెడ్డికి వీరు కృతజ్ఞతలు తెలియజేశారు. దీనికి ఆయన ఏక సభ్య కమిషనర్ను ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయాన్నీ బీసీ వెల్ఫేర్ జేఏసీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయకులు స్వాగతించారు. భవిష్యత్తులో బీసీల హక్కుల సాధనకు బీసీ సంఘాలన్నీ ఏకతాటిపైకి రావాలని, ఈ అంశం లో బీసీ వెల్ఫేర్ జేఏసీ పెద్దన్న పాత్ర పోషిస్తుందని వారు అభిప్రాయ వ్యక్తం చేశారు. త్వరలో రాష్ట్రం లోని బీసీ సంఘాల నేతలతో ప్రత్యేక ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తామని అలాగే భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని వెల్ఫేర్ జేఏసి నాయకులు స్పష్టం చేశారు.

# చేనేతలకు స్వర్ణయుగం

**నేతన్నలకు 365 రోజులు పని కల్పించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం**
**రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత ఓ జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, మంత్రులు టీజీ భరత్, ఫరూక్**

కర్నూలు, మే 06 (శ్రీచక్ర): మన ప్రభుత్వంలో చేనేతలకు స్వర్ణయుగం వచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత ఓ జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మే ఒకటవ తేదీన నెల్లూరు జిల్లాలో 175 నియోజకవర్గాలకు ఒకటి చొప్పున 175 ఎబఎవ పార్కులకు వర్చువల్ గా భూమి పూజ నిర్వహించిన సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబంధించి మంగళవారం ఎమ్మిగనూరు మండలం బనవాసి లో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత ఓ జౌళి శాఖ మంత్రి సవిత, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, చేనేత ఓ జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చేనేతల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారన్నారు. గత ప్రభుత్వం చేనేతలకు ఎటువంటి మేలు చేకూర్చలేదన్నారు. మంగళగిరిలో చేనేతలు పడుతున్న ఇబ్బందులు దగ్గరుండి చూసినందువల్ల తాను చేనేత జౌళి శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తనని పిలిచి చేనేతలను బాగా చూసుకోవాలని చెప్పారన్నారు.. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పవర్ లూమ్ కి 500 యూనిట్లు, హ్యాండ్లూమ్ కి 200 యూనిట్లు ఉచిత కరెంట్ అమలు పరుస్తున్నామన్నారు... అంతే కాకుండా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి నెల ఒక్కొక్క చోట ఎగ్జిబిషన్ లను ఏర్పాటు చేసి వారికి సౌకర్యంగా అన్ని సదుపాయాలు కూడా ఏర్పాటు చేసి వారికి కావాల్సిన ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చేసిన కృషి వల్ల రాష్ట్రానికి చాలా క్లస్టర్లు మంజూరు చేసి రూ.348 కోట్లు కేటాయించారన్నారు..చేనేతలకు లేటెస్ట్ డిజైన్ల శిక్షణ ఇచ్చేందుకు గాను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లను ఏర్పాటు చేయబోతున్నామని, ఎమ్మిగనూరు లో కూడా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫ్రేమ్ లూమ్స్ కావాలనుకునే వారందరికీ వారికి అర్హత ప్రకారం 90 శాతం సబ్సిడీతో ఫ్రేమ్ లూమ్స్ కూడా చేనేతలకు ఇస్తామన్నారు. ఇచ్చిన హామీ మేరకు త్రిఫ్ట్ ఫండ్ కూడా 5 కోట్ల రూపాయలు అందచేస్తామన్నారు. అంతేకాకుండా విశాఖలో 172 కోట్ల రూపాయలతో నిర్మించిన యూనిటీ మాల్ ను కూడా ప్రధానమంత్రి గారు ప్రారంభించారన్నారు.. అందులో మన చేనేతలు తయారుచేసిన వస్త్రాలు





ఎగ్జిబిషన్స్ లో నిరంతరనీగా పెట్టుకోవచ్చునన్నారు.. ప్రతి చేనేతకు 365 రోజులు పని కల్పించాలనదే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో చేనేతలకు హెల్త్ పాలసీ కూడా ఇవ్వబోతున్నామన్నారు. అదే విధంగా ఇచ్చిన మాట ప్రకారం చేనేతలకు పెన్షన్ కూడా పెంచామన్నారు. మెగా టెక్స్టైల్ పార్క్ ను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. 25 ఎకరాల్లో హ్యాండ్లూమ్ పార్క్, మిగతా భూమిలో ఇండస్ట్రియల్ టెక్స్టైల్ పార్క్ తీసుకొని వచ్చి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచామని, న్నా క్యాంటీన్ లు ప్రారంభించామని, దీపం 2 పథకం కింద ఉచిత సిలిండర్లు అందించామని, ఉచిత ఇసుక అందించామని మంత్రి తెలిపారు. పల్లె పండుగ ద్వారా రోడ్ల మీద గుంతలను పూడ్చామన్నారు.. ఇచ్చిన మాట ప్రకారం కర్నూలు కు హై కోర్టు బెంచ్ తీసుకొని వస్తున్నామని, అదే విధంగా డ్రోన్ హబ్ ను కూడా తీసుకొని వస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చేసిన కృషి వల్ల టెక్స్టైల్ పార్కు సాధ్యమయిందన్నారు. ఎంఎస్ఎంఈ పార్కు లో మొదటి దశలో 22 ఎకరాల్లో మూడు నెలల్లో మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తామన్నారు.. మిగిలిన 50 ఎకరాలలో టెక్స్టైల్ రిలేటెడ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశ్రామిక వాడకు ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కూడా ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరు బ్రాండ్ వస్త్రాలకు మా సహకారం ఉంటుందని తెలిపారు. రిలయన్స్ కంపెనీ వారు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత లను ఆర్థికంగా బలపరచాలనే ఉద్దేశంతో ఇలాంటి పార్కు లను ఏర్పాటు చేశారన్నారు... ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు.. చేనేత ఓ జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి మాట్లాడుతూ టెక్స్టైల్ పార్క్ ను మొదటి ఫేస్ లో అభివృద్ధి చేయడానికి ఏపీఐఐసీ నుంచి రోడ్లు, నీటి సదుపాయాలు కల్పించేందుకు 6.9 కోట్లు నిధులు కేటాయింపు చేశారన్నారు.. ఈ 77 ఎకరాలు పార్కులో 22 ఎకరాలు చిన్న చిన్న ప్లాట్లుగా మగ్గాలు పెట్టుకోవడానికి, మిగిలిన భూమి వస్త్ర పరిశ్రమ ఏర్పాటు చేసుకోవడానికి కేటాయించుకోవడం జరిగిందని కమిషనర్ తెలిపారు.వీవర్స్ కి ఐడెంటిటీ కార్డు ఇప్పించడం జరుగుతుందని, దీని వలన ముద్ర లోన్ వస్తుందని , కరెంటు ఫ్రీగా లభిస్తుందని తెలిపారు. ఇక్కడ కేటాయించిన ప్రదేశంలో షెడ్ లాగా కట్టుకొని, క్యాంటీన్ పెట్టుకొని, డిజైన్స్ స్టూడియో పెట్టుకన్నట్లైతే 365 రోజులు పని ఉంటుందని తెలిపారు. మన మార్కెటింగ్ మనమే చేసుకుని లాభపడవచ్చునని తెలిపారు...

## బనవాసిలో మెగా టెక్స్ టైల్ పార్కుకు భూమి పూజ చేసిన పలువురు మంత్రులు,

**మంత్రులకు ఘన స్వాగతం పలికిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,**
**మెగా టెక్స్ టైల్స్ పార్కు రాకతో ఎమ్మిగనూరులో రూపురేఖలే మారుతాయి అన్న ఎమ్మెల్యే బీవీ,**
**త్వరలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో రూపురేఖలే మారుతాయి అంటున్న ఎమ్మెల్యే బివి,**





ఎమ్మిగనూరు,మే,6 (శ్రీ చక్ర ):- టిడిపి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని 75 ఎకరాలలో చేయవల్సిన పనిని మొదటి విడత గా 20ఎకరాల్లో 6 . 6 కోట్ల నిధులతో టెక్సటైల్స్ పార్కుకు భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పిలుపుమేరకు మైనార్టీ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ ,భారీ పరిశ్రమలు, మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మాత్యులు టీజీ.భరత్, హ్యాండ్లూమ్స్ బీసీ సంక్షేమం అండ్ టెక్స్టైల్స్ శాఖ మాత్యులు సబిత , మరియు టెక్స్ టైల్స్ హ్యాండ్ లూం కమిషనర్ రేఖరాణి,,జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాష, సబ్ కలెక్టర్ మౌర్య భారద్వాజ్, మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటశ్వర్లు, మాజీ మంత్రి కె యి ప్రభాకర్,ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి,ఆలూరు ఇంచార్జ వీరభద్ర గౌడ్, మరియు బిజెపి,జనసేన జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ లు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మంత్రులు మరియు కమిషనర్,కలెక్టర్ చేనేతలు కార్మికుల కోసం వారి కష్టార్జితలను పంచుకునే విధంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ మంచి పని వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆయా శాఖల మంత్రులు తెలిపారు. అలాగే ఎమ్మిగనూరు చేనేత పట్టు వస్త్రాలను దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చే విధంగా త్వరలోనే కార్యక్రమాలను చేపడతామని ఆయా శ?ళ6:53 జూఎ, 06/05/2025ఠ +91 97038 60909: శాఖల మంత్రులు తెలిపారు. దేశంలోనే అగ్రగామి నెంబర్ వన్ గా మెగా టెక్స్ టైల్స్ పార్కును తీర్చిదిద్దే విధంగా రూపకల్పన చేస్తామని హామీ ఇచ్చారు. ఈటెక్స్ టైల్స్ పార్క్ రాకతో ఎమ్మిగనూరు నియోజకవర్గ రూపురేఖలే మారిపోతాయని ఎమ్మెల్యే బీవీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల నుండి పలువురు టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సిరి కాళి విద్యాసంస్థకు 18 మంది విద్యార్థులు ఎంపిక





రామచంద్రపురం,మే 6 ( శ్రీచక్ర)వివేకానంద మరియు గుడ్ సమాఖ్య గ్రూపు ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సిరికాలి తమిళనాడు విద్యా సంస్థ బాస్కెట్బాల్ అకాడమీకి 18 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గన్నమని చక్రవర్తి తెలిపారు .10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి బాస్కెట్బాల్ శిక్షణతో పాటు ఉచిత చదువు ఉచిత వసతి భోజన సౌకర్యాలు కల్పిస్తారని తెలిపారు.41 మంది విద్యార్థులు హాజరుకాగా 18 మందిని ఎంపిక చేసారని తెలిపారు .అకాడమీ సీఈవో ప్రవీణ్ వసంత్ నమాజ్ ఆధ్వర్యంలో ఈ ఎంపిక జరిగిందన్నారు.ఈ కార్యక్రమాలలో బాస్కెట్బాల్ అసోసియేషన్ రామచంద్రపురం తరపున జిఎస్వి బాబు ,గొల్లపల్లి కృష్ణ ,పోలిశెట్టి రాంబాబు ,ఇతర బాస్కెట్బాల్ అసోసియేషన్ సభ్యులు తో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలను లెక్కచేయని సంఘం తాసిల్దార్.





సంఘం మే 6. శ్రీ చక్ర. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి జెండా దిబ్బ పంచాయతీ పరిధిలో ఉన్న పట్టా భూములకు సంబంధించి ఆక్రమణలు వెంటనే తొలగించాలని ఫిబ్రవరి నెల 17వ తారీఖున సంగం తాసిల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. అయితే తాసిల్దార్ వినయ విధేయతలతో మంత్రివర్యులు కలిసి ఆ పనులు పూర్తి చేస్తామని నమ్మబలికటం జరిగిందని బాధితులు సుధీర్ బాబు ఏలయాస్ వినయ్ విజయ్ గౌస్ బాషా మరికొంతమంది బాధితులు సమాచారం తెలిపారు. ఇక్కడ చేయవలసిన పనుల కోసం స్థానిక అధికార పార్టీ నాయకులు అనేకసార్లు సంఘం తాసిల్దార్ని కలిసి ఆక్రమణల తొలగించాలని కోరడం జరిగిందని బాధితులు తెలిపారు. ఇక్కడ తాసిల్దారు వారికి సమాధానం పాము చావకుండా కర్ర ఇరగకుండా సమాధానాలు చెబుతూ ఇప్పటికీ ఐదు నెలలు గడిచిన మంత్రి ఆదేశాలు అమలు చేయడం లేదని బాధితులంతా ఆవేదన వ్యక్తపరిచారు. ఇటీవల కాలంలో తాసిల్దార్ పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ని కలిసి మంత్రి ఆదేశాలను అమలు చేయని తాసిల్దారిపై ఫిర్యాదు చేయడం జరిగిందని పాధిలో తెలిపారు. ఆరోజు జాయింట్ కలెక్టర్ స్పందించి సంఘం తాసిల్దార్ కి టెలిఫోన్ ద్వారా వివరాలు అడిగి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని బాధితులు తెలిపారు. అధికారులు అడిగిన సమయంలో సంఘం తాసిల్దార్ సమాధానం కచ్చితంగా చేస్తానని అంటూ అధికారులకు నమ్మబలుకుతున్నారని వారు తెలిపారు. ఇటీవల కాలంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పర్యటన అయిపోయిన అనంతరం వచ్చి కొలతలు వేస్తానని ఆక్రమణదారులు తొలగించి న్యాయం చేస్తానని తాసిల్దా రు చెప్పటం జరిగిందని వాటితులు తెలిపారు. మంత్రి ఆదేశాలనే పక్కన పెట్టిన తాసిల్దార్ ఇప్పుడు ప్రస్తుతం అధికారులు చెప్పిన మాట లెక్కచేయడని సమాచారం తెలుస్తుంది. ఈ విషయమై బుధవారం ఆత్మకూరు డివిజనల్ అధికారిని కలిసి సంఘం తాసిల్దార్ పై ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులంతా తెలిపారు. సంఘం తాసిల్దార్ని ఆత్మకూరు ఇన్చార్జి ఎమ్మార్వోగా బాధ్యతలు ఇవ్వడంతో అసలు మా పని జరగద్దా లేదా అని అంటూ జెండా దెబ్బవాకులు ఆందోళన చెందుతున్నారు ఇకనైనా జిల్లా అధికారులైన స్పందించి మంత్రి ఆదేశాలు జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని బాధితులు తెలుపుతున్నారు.

## సచివాలయం ఉద్యోగులపై చర్యలేవి..?ఆడింది ఆటగా పాడింది పాటగా వ్యవహార శైలి...



వెల్దుర్తి మే 06 (శ్రీ చక్ర) : మండలంలోని సచివాలయం ఉద్యోగులు వారి విధుల పట్ల ఆడింది ఆటగా పాడిందే పాటగా వ్యవహరిస్తున్న వారి పై చర్యలు ఎక్కడ అని మండల గ్రామ ప్రజలు వాపోతున్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామ సచివాలయం 1, 2 సచివాలయ ఉద్యోగులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. వేళలు పాటించకుండా ఎప్పుడు పడితే అప్పుడు సచివాలయాలకు వస్తున్నట్లు విశ్వనీయత సమాచారం. రెండు సచివాల యాల ఉద్యోగులు కేవలం ముగ్గురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. సంబంధిత మండలాధికారులు సచివాలయం ఉద్యోగులపై చర్యలు తీసుకుని ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## కొక్కుపాడు రోడ్డులో బైక్ ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు



కోట మే 6 (శ్రీ చక్ర): కోట మండలంలోని కొక్కుపాడు రోడ్డు వద్ద కోట పట్టణంలో మహాలక్ష్మి ఫీడ్ అండ్ కెమికల్స్ అధినేత వెంకట కృష్ణారెడ్డి (బాబు రెడ్డి) బైక్ మీద కొక్కుపాడు రోడ్డు నందు వెళ్తుండగా అతివేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు మలుపు వద్ద బైకును ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న వ్యక్తి బస్సు వెనక బాగాన బలంగా తగలడంతో కుడికాలు విరిగి తీవ్ర రక్తస్రావం అవ్వడంతో హుటాహుటిన హాస్పిటల్ కి తరలించారు.గతంలో కూడా అదే ప్రాంతంలో ఆర్టీసీ బస్సు మరోక వ్యక్తిని ఢీకొన్న సందర్భం ఉంది.ఆ సంఘటన జరిగి నెల రోజులు కాకమునిపే ఇప్పుడు మరలా ఆర్టీసీ బస్సు బైక్ ని ఢీకొనడం చూసి వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆర్టీసీ బస్సులు అతివేగంతో డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పించి సక్రమమైన రీతిలో బస్సులు నడపాలని వాహనదారులు కోరుతున్నారు.ఏదేమైనా ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు తరచుగా డ్రైవింగ్ యొక్క విధివిధానాలపై అవగాహన కల్పిస్తే బాగుంటుందని పలువురు అంటున్నారు. ఇటీవలనకోటమండలంఅగ్రహారం గ్రామానికి చెందిన విమలాకర్ రెడ్డి అనే వ్యక్తి కూడా అదే చోట ఆర్టీసీ బస్సు ఢీకొని ప్రమాదానికి గురవడం జరిగింది.

## ఊనుగుంటపాలెం వద్ద జింక మృతి



కోట మే 6 (శ్రీ చక్ర) : కోట మండలంలోని ఊనుగుంటపాలెం రోడ్డు సమీపంలో మామిడి తోపు ప్రక్కన జింక మృతి చెందింది.ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని ఊనుగుంటపాలెం సమీపం వద్ద అటవీ ప్రాంతం నుండి జింక నీటి కోసం రాగా అక్కడే ఉన్న కుక్కలు దాడి చేయడంతో మృతి చెంది ఉండవచ్చు అని ఫారెస్ట్ సెక్షన్ అధికారులు గాయం.శ్రీనివాసులు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం పశు వైద్యశాలకు మృతి చెందిన జింకను తీసుకెళ్లారు.

## కోట ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో...,ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు,,,డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారులకు జరిమానాలు....,

కోట మే 6 (శ్రీచక్ర) : డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారులకు,అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా వేయడం జరిగింది.ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని విద్యానగర్ సెంటర్ వద్ద కోట ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహన దారులను గుర్తించి జరిమానా విధించారు.అనంతరం కోట ఎస్సై పవన్ కుమార్ పలు వురు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల పట్ల కౌన్సెలింగ్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శ్యాంసన్,జాకీర్ హుస్సేన్,శ్రీహరి లు ఉన్నారు.



# కొత్తూరు గ్రామంలో అసంఘటిత కార్మికులకు అవగాహన సదస్సు





ఏలూరు మే 6,(శ్రీ చక్ర)×బాలలకు ఉన్నత చదువులు చదివించడం వల్ల వ్యక్తిగత అభివృద్ధే కాక సమాజఅభివృద్ధి జరుగుతుందని ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు అన్నారు మంగళవారం:రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలో అసంఘటిత కార్మికులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు మాట్లాడుతూ శ్రామికుల పిల్లలు శ్రామికులుగా ఉండరాదని, బాలలకు ఉన్నత చదువులు చదివించడం వల్ల వ్యక్తిగత అభివృద్ధే కాక సమాజ అభివృద్ధి కూడా జరుగుతుందిని తెలిపారు. బాలలు ఉన్నత విద్యను అభ్యసించే విధముగా చిన్ననాటి నుండే ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాలలో అక్కడక్కడ వెట్టి చాకిరి వంటి అసాంఘిక కార్యక్రమాలు ఇంకా కొనసాగుతున్నాయని ఇటువంటి వాటిని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, దృష్టికి తీసుకురావాలని సూచించారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ రూరల్ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనకబడిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని సూచించారు.ఈ ఉపాధి హామీ శ్రామికులకు త్రాగునీరు, వైద్య సదుపాయం, తదితర కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి కార్మికులు తమ వివరాలను ఈ-శ్రాం పోర్టల్ నందు నమోదు చేసుకోవడం ద్వారా ఉచిత పథకాలు ఇన్సూరెన్స్, వైద్యం, ప్రధానమంత్రి ఆవాసన యోజన,మొదలైన పథకాలను పొందటంలో సులభతరం అవుతుందని తెలిపారు. ప్రమాదాలలో ఇచ్చే పరిహారాన్ని కూడా పెంచడం జరిగిందని తెలిపారు.పల్లెలలో బాల్యవివాహాలు తరచుగా జరుగుతున్నాయని కావున అధికారులు ప్రజలను చైతన్యవంతం చేయడంలో ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థలకు సహకరించాలని సూచించారు.అన్ని సంస్థలు విధిగా పనిచేస్తున్న అక్కడక్కడ బాల్య వివాహాలు జరుగుతున్నాయని బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన మరియు స్త్రీలకు పిల్లలకు ప్రకృతి వైపరీత్యాలకు లోనయిన ప్రజలకు,విభిన్న ప్రతిభావంతులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసి వారి యొక్క కేసులను నడిపించడంలో న్యాయ సేవాధికార సంస్థలు కృషి చేస్తున్నాయని కావున ఈ అవకాశాన్ని కక్షిధారులు వినియోగించుకోవలసిందిగా సూచించారు.క్రిమినల్ కేసులలో ముద్దాయిలకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ ద్వారా కేసులను ఉచితంగా వాదించడం జరుగుతుందని ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు పి.రత్నరాజు, డిసిపివో శ్రీమతి సూర్య చక్రవేణి, అసిస్టెంటు ప్రాజెక్టు మేనేజరు శ్రీమతి పి.శ్రీదేవి, అసిస్టెంటు ప్రాజెక్టు అధికారి షేక్ బాషారహ్ తుల్లా, గ్రామ సర్పంచి కె. పద్మా వతి, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ వినోద్, రాజ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# బాస్కెట్బాల్ పోటీలకు 48 మంది విద్యార్థులు ఎంపిక...!



రామచంద్రపురం,మే 6 (శ్రీచక్ర )ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ,రామచంద్రపురం బాస్కెట్బాల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సబ్ జూనియర్స్ బాలబాలికల ఎంపిక పోటీలకు 48 మందిని ఎంపిక చేసినట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గన్నమనేని చక్రవర్తి తెలియజేశారు. ఈ మేరకు రామచంద్రాపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఎంపిక కార్యక్రమం ఉత్సాహ బరితంగా జరిగింది .ఈ ఎంపికలకు 118 మంది బాలురు 86 మంది బాలికలు పాల్గొన్నారు వీరిలో 24 మంది బాలురను 24 మంది బాలికల క్రీడాకారుల ఎంపిక చేశారు . ఎంపికైన వారిలో శిక్షణలో ప్రతిభ కనబరిచిన బాలికల జట్టుకు 12 మందిని ,బాలురు జట్టుకు 12 మందిని ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు .ఎంపిక చేసిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాస్కెట్బాల్ జట్లు రాష్ట్రస్థాయి 10వ సబ్ జూనియర్స్ బాస్కెట్బాల్ పోటీలలో పాల్గొంటారని చెప్పారు.ఈనెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు చిత్తూరులో జరిగే పోటీల్లో ఈ జట్లు పాల్గొంటాయని చక్రవర్తి ఈసందర్భంగా తెలిపారు.



# జీవో నెంబర్ 77 రద్దు చేయాలి



భీమవరం మే 6( శ్రీ చక్ర )అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జీవో నెంబర్ 77 రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు.. జీ.ఓ నెంబర్ 77 పిజి విద్యార్థులు పాలిట శాపంగా మారడం జరిగిందని ఈ యొక్క జీవో నెంబర్ 77 వలన పేద మధ్యతరగతి విద్యార్థులు పీజీ విద్యకు దూరం అవడం జరుగుతుందని విద్యార్థుల ఆందోళన చేశారు..ఈ విషయంపై ఏబీవీపీ గత ఐదు సంవత్సరాలుగా పోరాటం చేయడం జరుగుతుందని,. ఈ విషయంపై ఎన్నికల సమయంలో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ నారా లోకేష్ యువగళం పాదయాత్రలో విద్యార్థులకు జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ అధికారంలోకి వచ్చి దాదాప సంవత్సరం పూర్తవుతున్న ఇప్పటికీ జీవో నెంబర్ 77 ని రద్దు చేయకుండా ఐసెట్ ఎగ్జామినేషన్ ని ఈనెల 7 తేదీ నుండి నిర్వహించడం జరుగుతుం దన్నారు. . దీనివల్ల పేద మధ్య తరగతి విద్యార్థులు ఫ్లీజ్ రీమేస్మెంట్ రాక పీజీ విద్యకు దూరం అవడం జరుగుతుంది అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తీవ్రంగా ఖండిస్తూ. ఈరోజు జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భీమవరం ప్రకాశం చౌక్ లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విభాగ కన్వీనర్ కాయిత డిన్ను చందు, జిల్లా కన్వీనర్ రాయి వెంకట్, పాట్నా కార్యదర్శి రత్నాల జగదీష్ పట్న, సహాయ కార్యదర్శి సాయి కృష్ణ, సూర్య ప్రకాష్ మరియు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

# "విద్యార్థులకు బ్యాంకింగ్ రంగం పై అవగాహన "

భీమవరం మే 6 శ్రీచక్ర వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా డాక్టర్ వై ఎస్ ఆర్ మెమోరియల్ ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయం భీమవరం నందు డి.జీ .ఎం. కె.ఆర్.కె.రామకృష్ణం రాజు డబ్బు పొదుపు చేయడంపై విద్యార్థులు చిన్నతనంనుండి అలవాటు చేసుకోవాలని, బ్యాంకింగ్ విధానం పై అవగాహన కల్పించారు. రిటైర్డ్ అధ్యాపకులు కలిగొట్ల గోపాలశర్మ విద్యార్థులకు యోగ,మూడు చేపల కథలోని ముందు చూపు ఉంటే ఎటువంటి సమస్య నుండి ఐన బయట పడవచ్చు అను నీతిని వివరించారు . ఎం.డి. సరోజిని భగవద్గీతలోని శ్లోకాలుచెప్పడం జరిగింది .గ్రంథాలయ అధికారి విద్యార్థులచే పుస్తక పఠనం చేయించడం జరిగింది.నృత్య కళాకారులు జె .శ్యామ్ డాన్స్ నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ, భీమవరం శాఖ చైర్మన్ బుద్ధరాజు వెంకటపతి రాజు,సమాజ సేవకులు అల్లు శ్రీనివాస్ ,దినేష్ జైన్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వేసవిలో సమయాన్ని వృధా చేయకుండా ప్రాపంచిక విషయాలు, స్పోకెన్ ఇంగ్లీష్, సంస్కృత భాషా లలో ప్రావీణ్యత సంపాదించాలని, తద్వారా పారువైన నేతాశక్తిని పెంపొందించుకోవచ్చని పిలుపునిచ్చారు.గ్రంథాలయ అధికారి యస్ వెంకటేశ్వరరావు , సిబ్బంది వి. సోమరాజు , పుష్ప విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .ఈ రోజు వాసవిక్లబ్ వారు విద్యార్థులకు బిస్కెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమాలు జూన్ 6తేదీవరకుజరుగుతాయనివిద్యార్థులు ఈ కార్యక్రమా లను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి కోరారు .



# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, ప్రభుత్వం మీ వెంటే ఉంది...

**అకాల వర్షాల వలన నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తాం..**

**పరిమితికి మించి పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో ధాన్యం సేకరణకు అనుమతులు మంజూరు...**

**పశ్చిమగోదావరికి ఒక లక్ష, ఏలూరు జిల్లాకు 50 వేలు మెట్రిక్ టన్నులు అదనపు ధాన్యం సేకరణకు ఆమోదం..**

**త్వరలో ఎఫ్ సి ఐ ద్వారా రూ.50 కోట్లతో తార్పాలిన్ లు 50% సబ్సిడీతో రైతులకు అందజేయడానికి కార్యాచరణ....**





భీమవరం: మే 6, ( శ్రీ చక్ర )రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని ధాన్యం సేకరణ లక్ష్యానికి మించి కొనుగోలుకు చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టర్ కార్యాలయంలోని వశిష్ట సమావేశం మందిరం నందు మంత్రి నాదెండ్ల మనోహర్ పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల ప్రజా ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి రైతుల నుండి రబీ ధాన్యం సేకరణలో ఎదురౌతున్న సమస్యలపై సమీక్షించి ఆదేశించారు. సమావేశాన్ని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించి ఆదివారం కురిసిన వర్షాల వల్ల ధాన్యం తడిసి రైతులు ఆందోళన చెందుతున్న అంశాలను మంత్రికి వివరించారు. అనంతరం ఉభయ పశ్చిమగోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్లు ఇప్పటి వరకూ తమతమ జిల్లాలో రబీ ధాన్యం సేకరణ ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులు, మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు మంత్రికి వివరించారు. తొలుత పశ్చిమగోదావరి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రగతిని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి వివరించినపుడు జిల్లాలో ధాన్యం సేకరణ లక్ష్యం ఆరు లక్షల మెట్రిక్ టన్నులు కాగా ఇప్పటివరకు సుమారు 4,88,225 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ జరిగిందని తెలిపారు. రైతులకు నగదు గడువు లోపుగా 24 గంటల్లోనే జమ కావడం జరిగిందన్నారు. అంచనాలకు మించి పంట దిగుబడి ఎక్కువగా రావడం వలన అదనపు ధాన్యం సేకరణకు అనుమతులను మంజూరు చేయాలని కోరడం జరిగింది. అదనపు ధాన్యం సేకరణకు ఇంకా సుమారు 30 లక్షలు గన్ని బ్యాగులు అవసరం ఉన్నాయని తెలిపారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో ఫిర్యాదులను పరిష్కరించడానికి జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేసి పరిష్కరించడం జరుగుచున్నదని వివరించారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాకు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని, దీనిని 7.50 లక్షలకు పెంచి అనుమతులు ఇవ్వాలని కోరారు. పెంటపాడు ప్రాంతంలో కొంత సమయం కోతలు ఆలస్యంగా వచ్చాయని, తాడేపల్లి నియోజకవర్గానికి ప్రత్యేకంగా 25,000 మెట్రిక్ టన్నులు అదనపు ధాన్యం సేకరణకు మంజూరు ఇవ్వాలని సభలో తెలిపారు. రైతులు ఖాతాల్లో డబ్బులు పడడానికి ఒక నెల రోజులు గడువు అయినా పర్వాలేదని, ధాన్యం కొంటే చాలని వివరించారు. భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఊహించని రీతిలో పంట పండిందని, ఖరీఫ్ పంట వరదల కారణంగా పోయిందని, రబీలో 75 కేజీలు బస్తాల తూకంతో సుమారు 55 నుండి 60 బస్తాల దిగుబడి వచ్చిందన్నారు. అదనపు ధాన్యాన్ని కొనకపోతే రైతులు నష్టపోతారని తెలిపారు.తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ అదనపు ధాన్యం సేకరణకు అనుమతులు ఇవ్వాలని, గన్ని బ్యాగుల సమస్య కూడా ఉందని తెలిపారు. ఖరీఫ్ పంట షెడ్యూల్ తప్పడంతో తుఫానులు, వరదలు బారిన పడి పంట నష్టపోతున్నారని, జూన్ 10 నుండి జూలై 10 వరకు నాట్లు పడేలా షెడ్యూల్ ఉంటే తుఫాను ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఏలూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు పి.ధాత్రి రెడ్డి మాట్లాడుతూ జిల్లా ధాన్యం సేకరణ లక్ష్యం 3.53 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి రూ.487 కోట్ల రూపాయలు ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, అధికంగా పండిన పంటను దృష్టిలో ఉంచుకొని మరికొంత అదనపు ధాన్యం సేకరణకు అనుమతులను మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది.సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఎన్నడూ లేని రీతిలో రబీ, ఖరీఫ్ పంటల్లో రాష్ట్రలో 48.90 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసి 11,400 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లో జమచేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 37 లక్షల మెట్రిక్ టన్నుల మాత్రమే కొనుగోలు చేసిందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే గత ప్రభుత్వం రూ.1,674 కోట్లు ధాన్యం బకాయిలు చెల్లించకపోవడంతో, ఆ బకాయిలను కూడా ప్రస్తుత ప్రభుత్వమే చెల్లించడం జరిగిందన్నారు. అకాల వర్షాల వల్ల రైతులకు నష్టపోకుండా తడిసి ధాన్యం అంతా కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం నిమ్ము 22 శాతం వరకూ ఉన్నా కొనుగోళ్లు జరపాలని అధికారులకు ఆయన ఆదేశించారు. వర్షాల వల్ల ప్రభావితమైన పంటల ఎన్యూమరేషన్ ప్రక్రియ వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్లను అదేశించామని ఆయన తెలిపారు. రైతులతో పాటు మిల్లర్ల హితం కూడా ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని, రైతులకు అండగా నిలిచే ప్రభుత్వ కృషిలో మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని మంత్రి కోరారు. ఎమ్మెల్యేల సూచన, మిల్లర్ల కోరిక మేరకు అన్ని జిల్లాల్లో ఇకపై బ్యాంకు గ్యారంటీనీ ప్రమాణికంగా 1:2 గా అమలు చేస్తామని తెలియజేశారు. అలాగే రెండు జిల్లాల్లో సియంఆర్ టార్గెట్ ను అదనంగా పెంచామని, పశ్చిమగోదావరి జిల్లాకు ఒక లక్ష టన్నులు, ఏలూరు జిల్లాకు 50 వేలు టార్గెట్ లను పెంచుతున్నామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మీడియా సమావేశం నిర్వహించి సమావేశంలో చర్చించిన అంశాలను మీడియా ప్రతినిధులకు వివరించారు.రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఎండి డా.మనజీర్ జిలాని సామూల్ మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాల్లోని గన్ని బ్యాగులను ఉంచాలని, ధాన్యం సేకరణకు వినియోగిస్తున్న వాహనాల అనుమతులను వెంటనే మంజూరు చేయాలని, రైస్ మిల్లర్స్ కూడా జాప్యం లేకుండా ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు టి.రాహుల్ కుమార్ రెడ్డి, పి.ధాత్రి రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లాల రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, పౌరసరఫరాల సంస్థల జిల్లా మేనేజర్లు, పౌరసరఫరాల అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

## కిషోర బాలికలకు వికాసం పై అవగాహన కార్యక్రమం...

జీలుగుమిల్లి మే 06 శ్రీ చక్ర బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి దేవమ్మ సిబ్బంది కి ఆదేశించారు.మంగళవారం జీలుగుమిల్లి అంగన్వాడి సెంటర్ లో కిశోర బాలిక వికాసం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.అసభ్యకరంగా ప్రవర్తించే పురుషుల పట్ల బాలికలు అప్రమత్తం గా ఉండాలని సూచించారు.మండలం వ్యాప్తంగా మే 2 నుంచి జూన్ 10 వరకు కిషోర వికాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా యుక్త వయసు ఉన్న బాలికలను ఒక చోటికి తీసుకువచ్చి ఆరు రకాల అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు నాగమణి, సరళ, అరుణంబ ఆరోగ్య సిబ్బంది, మహిళా పోలీసులు,వెలుగు వి ఓ ఎ లు పాల్గొన్నారు..





శ్రీచక్ర

బుధవారం 07 మే 2025


# అమరావతి బాధ్యత ఆర్కేకే



విజయవాడ , మే 6,వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేశారు. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే ఈ విషయంలో ముందడుగు వేయలేకపోయారు. అమరావతిని నిర్వీర్యం చేశారని విమర్శను మూటగట్టుకున్నారు. ఇప్పుడు అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో.. ఏం చేయాలో జగన్మోహన్ రెడ్డికి అంతు పట్టడం లేదు. ఇటువంటి సమయంలో ఓ కీలక నేత సాయం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.అమరావతివిషయంలో ఎలా ముందుకు వెళ్లాలి అన్న దానిపై వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి మల్లగుల్లాలు పడుతున్నారు. తాను వ్యతిరేకించిన అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇది ఒక విధంగా జగన్మోహన్ రెడ్డికి ఎదురైన పెద్ద దెబ్బ. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేశారు. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే ఈ విషయంలో ముందడుగు వేయలేకపోయారు. అమరావతిని నిర్వీర్యం చేశారని విమర్శను మూటగట్టుకున్నారు. ఇప్పుడు అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో.. ఏం చేయాలో జగన్మోహన్ రెడ్డికి అంతు పట్టడం లేదు. ఇటువంటి సమయంలో ఓ కీలక నేత సాయం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.2014లో టిడిపి అధికారంలోకి వచ్చింది. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. అయితే అప్పట్లో జగన్మోహన్ రెడ్డి సైతం సమ్మతించారు. తాను వ్యతిరేకించినా అమరావతి రాజధానిగా ఎంపిక ఆగదని అంచనాకు వచ్చారు. అమరావతిని వ్యతిరేకిస్తే రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని జగన్ మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఆ సమయంలో మంగళగిరి ఎమ్మెల్యే గా ఉన్న ఆళ్ల రామకృష్ణారెడ్డి సేవలను వినియోగించుకున్నారు. అమరావతికి స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు రైతులు. కానీ అక్కడక్కడ కొంతమంది రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అటువంటి వారిని కూడా తీసుకొని ఆళ్ల రామకృష్ణారెడ్డి న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలు చేయించేవారు. కోర్టు నుంచి వ్యతిరేక తీర్పులు వచ్చేవి. దీంతో దానిపై విస్తృతంగా ప్రచారం చేసేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. సోషల్ మీడియా వేదికగా విషం ప్రయత్నం చేసేది. అప్పట్లో ఇది రాజకీయంగా బాగా వర్కవుట్ అయ్యింది. అందుకే మరోసారి అదే ఫార్ములాను అనుసరించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.మొన్నటి ఎన్నికల్లో మంగళగిరినుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డిని తప్పించారు జగన్మోహన్ రెడ్డి. బీసీ ప్రయోగం చేస్తూ కాండ్రు కమల అనే మహిళ నేతకు టికెట్ ఇచ్చారు. కానీ నారా లోకేష్ 90 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అయితే ఆళ్ల రామకృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డి పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. కొద్ది రోజులకే తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన మంగళగిరి నియోజకవర్గంలో ప్రచారం చేశారు కానీ.. వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోలేకపోయారు. అయితే ఇప్పుడు అమరావతి రాజధాని నిర్మాణం ప్రారంభమైన నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి కొత్త నిర్ణయం తీసుకున్నారు. తిరిగి ఆళ్ల రామకృష్ణారెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ మేరకు సూత్రప్రాయంగా నిర్ణయించుకున్న జగన్ ప్రకటనకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ల పై విమర్శలు చేస్తున్నారు. అమరావతి నిర్మాణాన్ని ఆపలేకుండా పార్లమెంట్లో చట్టం చేయనున్నారు. అది జగన్మోహన్ రెడ్డికి కూడా తెలుసు. అందుకే అమరావతి నిర్మాణంలో అవినీతి, వైఫల్యాలను బయటకు తీసే బాధ్యతను ఆళ్ల రామకృష్ణారెడ్డికిజగన్ అప్పగించినట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బాధ్యతలు అప్పగించి.. అమరావతి పై ఫుల్ ఫోకస్ పెట్టే బాధ్యతను ఆళ్ల రామకృష్ణారెడ్డికి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే ఆళ్ల రామకృష్ణారెడ్డి అవసరం ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి ఏర్పడింది. అందుకే పిలిచి మరి బాధ్యతలు కట్టబెడుతున్నారు.

# మే 7వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు... తూపిలి.రాధాకృష్ణారెడ్డి...

కోట మే 6 (శ్రీచక్ర) : ఈ నెల (మే) 7వ తేదీ బుధవారం నుండి కొత్త రేషన్ కార్డులు పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి.రాధాకృష్ణారెడ్డి తెలిపారు.రాష్ట్రంలో అఖండ విజయంతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మే నెల 7వ తేదీ బుధవారం నుండి కొత్త రేషన్ కార్డులు మంజూరు కొరకు దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించిందని చెప్పారు.ఈ ప్రక్రియలో భాగంగా కొత్తగా రేషన్ కార్డు కావాలనుకునేవారు,రేషన్ కార్డులలో తమ పిల్లల పేర్లను నమోదు చేసుకోవాలనుకునేవారు,ఇప్పటికే రేషన్ కార్డులో పేరు ఉండి వివాహమై భార్యతో కలిసి విడిగా కొత్త రేషన్ కార్డు కావాలనుకునేవారు,రేషన్ కార్డులో చిరునామా మార్చుకోవాలని వారు,రేషన్ కార్డులో పొరపాట్లను సరిదిద్దుకోవాలనుకునేవారు మే 7వ తేదీ బుధవారం నుండి దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.ప్రభుత్వం ద్వారా పొందాలనుకునే ఏ సంక్షేమ పథకానికైనా కూడా రేషన్ కార్డు లో పేరు నమోదయి ఉండటం,రేషన్ కార్డు కలిగి ఉండటం తప్పనిసరి కాబట్టి గతంలో రేషన్ కార్డు ఉండి వైకాపా ప్రభుత్వం ద్వారా రేషన్ కార్డు రద్దు చేయబడిన వారు కొత్త రేషన్ కార్డు కొరకు,రేషన్ కార్డులో పేర్ల నమోదుకు పేర్ల తొలగింపుకు,రేషన్ కార్డులో మార్పులకు చేర్పుల కొరకు తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ కూటమి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాధాకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.



# కోట క్రాస్ రోడ్డు వద్ద బస్ షెల్టర్ ను నిర్మించాలి..,--సారంగం రమేష్ బాబు...



కోట మే 6 (శ్రీచక్ర) : కోట మండలంలోని కోట క్రాస్ రోడ్డు వద్ద బస్ షెల్టర్ ను నిర్మించాలని ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోనల్ బోర్డు చైర్మన్ సన్నపురెడ్డి.సురేష్ రెడ్డిని బిజెపి కోట మండలం మాజీ అధ్యక్షుడు సారంగం.రమేష్ బాబు కోరారు.ఈ సందర్భంగా మంగళవారం తిరుపతి జిల్లా గూడూరులో జరిగిన ఓ కార్యక్రమంలో సన్నపురెడ్డి.సురేష్ రెడ్డి హాజరయ్యారు.ఈ మేరకు కోట పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొని కోట పట్టణంలోని కోట క్రాస్ రోడ్డు వద్ద బస్సు షెల్టర్ యొక్క అవసరతను తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు.కోట,వాకాడు,చిట్టమూరు మండలాలకు ప్రధాన కూడలి అయినటువంటి క్రాస్ రోడ్డు వద్ద గతంలో బస్సు షెల్టర్ ఉండేదని,ప్రస్తుతం రోడ్డు విస్తరణలో భాగంగా ఆ బస్ షెల్టర్ ను తొలగించారని తెలియజేశారు.ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎటువంటి నీడ ఆధారం లేక మండుటెండలో ప్రయాణికులు నానారకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అంతేకాకుండా ప్రయాణికులు బస్సులు వచ్చేదాకా ఎండలోనే ఉంటూ ప్రయాణాలు కొనసాగిస్తున్నారని తెలియజేశారు. ప్రధానంగా వృద్ధులు,మహిళలు, విద్యార్థులు,అధికారులు అవస్థలు పడుతున్నారని క్షుణ్ణంగా వివరించారు. అయితే బస్ షెల్టర్ నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకోవాలని కోరారు.

# మళ్లీ సిద్ధార్థ సంస్థలకే దేవాదాయ భూములు

విజయవాడ,మే 6,ఏపీలోలీజులమాటునఅన్యాక్రాంతమవుతున్న దేవుడి ఆస్తుల్ని వాటి అనుభవదారులకే కట్టబెట్టేలా ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భూములు అన్యాక్రాంతమ వుతున్నా ఆ శాఖ వాటిని కాపాడే ప్రయత్నాలు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. లీజుల్ని పొడిగిస్తే అవి ఎప్పటికీ దేవుళ్లకు దక్కవని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా ప్రభుత్వం ఖాతరు చేయడం లేదుఇటీవల విజయవాడలో ప్రముఖ విద్యా సంస్థలకు దేవాదాయ శాఖ భూమి లీజును పొడిగించే అంశం వెలుగు చూసింది. నగరం నడిబొడ్డున వందల కోట్ల ఖరీదు చేసే దుర్గగుడి ఆలయ భూముల్ని నామమాత్రపు ధరతో 50ఏళ్ళ పాటు లీజుకు ఇచ్చే ప్రతిపాదనల్ని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు అడ్డుకున్నారు.వ్యాప్తంగా దేవాదాయ శాఖకు ఉన్న భూములపై సమగ్రంగా సర్వే జరిపించడంతో పాటు కొత్త లీజుల్ని పొడిగించడానికి సర్వే చేపట్టాలని ఆదేశించినా ఫలితం లేకపోయింది. బెజవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి చెందిన విలువైన భూముల్ని లీజుకు ఇవ్వడానికి ఏకంగా నిబంధనల్ని సవరిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. న్యాయపరమైన అభ్యంతరాలు తోసిపుచ్చి జారీ చేసిన జీవో చర్చనీయాంశంగా మారింది.ఏపీలో దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న వేల ఎకరాల భూముల్లో విలువైన భూములన్నీ రాజకీయ నేతల సిఫార్సులతో కూడిన లీజుల్లోనే ఉన్నాయి. వీటిపై నామ మాత్రపు ఆదాయం మాత్రమే సమకూరుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 139 వివాదాస్పదం అవుతోంది. దేవాదాయ శాఖలో ప్రస్తుతం పూర్తి స్థాయి కమిషనర్ లేరు. ఐఏఎస్ అధికారులు విధులు నిర్వర్తించాల్సిన శాఖలో దుర్గగుడి ఈవోకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.ఈ క్రమంలో ఏప్రిల్ 17న దేవాదాయ శాఖ ఇంఛార్జి కమిషనర్ హోదాలో ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ హిందూ ధార్మిక సంస్థలు, దేవాదాయ సంస్థల స్థిరాస్తుల లైసెన్స్ నిబంధనలు 2003లో మార్పుల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఏపీలో ఛారిటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థలకు భూముల్ని కేటాయించే విషయంలో నిబంధనల్ని సడలించాలని ఆ లేఖల పేర్కొన్నారు. ఇంఛార్జి కమిషనర్ లేఖపై ప్రభుత్వం ఆగమేఘాలపై స్పందించింది. ఏపీ దేవాదాయ శాఖ పరిధిలోని వ్యవసాయేతర భూముల లీజుల నిబంధనల్ని సడలిస్తూ జీవో జారీ చేశారు. దేవాదాయ భూముల లీజుల్లో ఉన్న నిబంధనల్లో మార్పులు చేసేలా సబ్ క్లాజ్‌లను చేర్చారు.దీని ప్రకారం ఏపీ ఛారిటబుల్ అండ్ హిందూ మత సంస్థల చట్టం 1987 సెక్షన్ 2(5) ప్రకారం గుర్తించిన ప్రముఖ సంస్థలు ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ, లాభాపేక్షరహితంగా సేవా కార్యక్రమాలను 20ఏళ్లకు పైబడి నిర్వహిస్తుంటే వారికి లీజుల్ని పొడిగించడం, బహిరంగ వేలం లేకుండానే భూముల్ని కేటాయించడం, నామమాత్రపు ధరకు భూముల్ని కేటాయిస్తారు. అయా సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలను సజావుగా కొనసాగించేందుకు ఈ నిబంధనలు చేరుస్తున్నట్టు జీవో దేవాదాయ శాఖ పేర్కొంది.దేవాదాయ శాఖ జారీ చేసిన జీవో నంబర్139 కొన్ని సంస్థలకు లబ్ది చేకూర్చడానికేనని అనుమానాలు ఉన్నాయి. విజయవాడలో ప్రముఖ విద్యా సంస్థ యాభై ఏళ్లుగా దుర్గగుడి భూముల్ని లీజుకు తీసుకుంది. మరో యాభై ఏళ్లకు లీజుకు ఇవ్వాలని చేసిన విజ్ఞప్తిని దేవాదాయ శాఖ లీగల్ విభాగం అభ్యంతరం వ్యక్తం చేసింది.వందేళ్లకు పైబడిలీజులో ఉంటే అయా సంస్థలకే యాజమాన్య హక్కులు లభిస్తాయని, దేవాదాయ శాఖ నష్టపోతుందని అభ్యంతరం వ్యక్తం చేసింది. లీజు ముగియడంతో వాటిని 7ఏళ్ల లోపు గడువుతోనే కొత్త లీజులు మంజూరు చేయాలని ప్రతిపాదించారు. పాత లీజుల్ని రద్దు చేయకుండా కొనసాగించుకుంటూ వెళ్లడం భూములపై ప్రభుత్వమే యాజమాన్య హక్కుల్ని వదులుకున్నట్టు అవుతుందని హెచ్చరించారు.ఈ మేరకు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్ మధ్య లేఖలు నడిచినట్టు తెలుస్తోంది. అనూహ్యంగా కమిషనర్ నిబంధనల్లో సవరణలు చేయాలని కోరిన పదిహేను రోజుల్లోనే జీవో వెలువడటం వెనుక ఏం జరిగిందనేది ఆసక్తికరంగా మారింది.

# మిశ్రమ పంటలతో రైతులకు అధిక లాభాలు

కోట మే 6 (శ్రీచక్ర) : మిశ్రమ పంటలతో రైతులకు అధిక లాభాలు వస్తాయని శ్రీ సత్య సాయి జిల్లా పి ఎం ఎం టి విజయ్ రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మంగళవారం కోట మండలం తిన్నెలపూడి గ్రామంలో పోస్ట్ ఫార్మర్ వెంకటయ్య కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఏటీఎం 12 రకాల కూరగాయల విత్తనాలతో నాటడం జరిగిందని తెలిపారు.వీటిలో ప్రధానంగా ఐదు రకాల పంటలు చిక్కుడు,బెండ,ముల్లంగి, బీట్రూట్,క్యారెట్ వేయడం జరిగిందని తెలిపారు.ఐదు రకాల పంటలతో రైతుకు నెలకు 20వేల నుండి 25 వేల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు.తక్కువ విస్తీర్ణంలో సాగు చేయడం తక్కువ పెట్టుబడితో వ్యవసాయం చేయడం వల్ల రైతులకు అధిక లాభాలు తప్పనిసరి అని తెలియజేశారు.పురుగుమందులు, రసాయనిక ఎరువులు వాడకం లేకుండా పండిస్తుండడంతో అన్ని రకాలుగా ఆరోగ్యకరమని రైతులు ఇలా పండించే విధానం పట్ల ఆసక్తి కనబరచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోట మండల ఇన్చార్జి పద్మ,ఐ సి ఆర్ పి లు శివకుమారి,భాగ్యలక్ష్మి,మోడల్ మేకర్ శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.



# హడావిడి పనులే కారణం

## నివేదిక ఇచ్చిన త్రిసభ్య కమిటీ

విశాఖపట్టణం, మే 6, సింహాచలం అప్పన చందనోత్సవం సందర్భంగా జరిగిన ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. గత వారం సింహాచలం వరాహ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో చందనోత్సవం సందర్భంగా స్వామి వారి నిజరూప దర్శనం కోసం వచ్చిన భక్తులపై గోడ కూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు.సింహాచలంలో గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, ఇరిగేషన్ ఇంజనీర్ చీఫ్ వెంకటేశ్వరరావు, ఐజీ ఆకే రవికృష్ణలతో కూడిన కమిటీ విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.సింహాచలం దుర్ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు త్రిసభ్య కమిటీ ఛైర్మన్ , పురపాలక శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ నివేదికను సమర్పించారు. ఏప్రిల్ 30 తేదీన చందనోత్సవం రోజు సింహాచలంలో భారీ వర్షానికి గోడ కూలిన దుర్ఘటనలో 7గురు భక్తుల మృతి చెందారు. చందనోత్సవానికి ముందు మాస్టర్ ప్లాన్‌లో లేని గోడను ఆలయ అధికారులు నిర్మించారు.కొండ ప్రాంతంలో ఎలాంటి పైల్ ఫౌండేషన్ లేకుండా రెండు అడుగుల వెడల్పుతో 70 అడుగుల పొడవున గోడను నిర్మించారు. తాత్కాలికంగా నిర్మించిన గోడకు పునాది కూడా లేదని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. భారీ వర్షం కారణంగా పెద్ద ఎత్తున నీరు, బురద చేరి బరువు కారణంగా గోడ కూలినట్టు కమిషన్ అభిప్రాయపడింది.గోడ దిగువకు నీరు వెళ్లేందుకు లీప్ హోల్స్ కూడా లేవని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. చందనోత్సవానికి వారం రోజుల ముందు ఈ గోడను హడావిడిగా నిర్మించినట్టు నివేదికలో వివరించారు.కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ లో భాగంగా గోడ నిర్మాణానికి హడావిడిగా అనుమతులిచ్చారని, దీనిపై ఎలాంటి డిజైన్లు లేవని వివరించారు. గోడ నిర్మాణానికి ఎలాంటి డిజైన్లు, కనీసం పునాది కూడా లేకుండా నిర్మించేశారని ప్రాథమిక నివేదికలో కమిషన్‌లో వివరించింది.గోడ పటిష్టత గురించి, భక్తుల భద్రత గురించి ఎలాంటి తనిఖీలు చేయలేదని కమిషన్ పేర్కొంది. విశాఖ సీపీ సహా వివిధ శాఖలకు చెందిన సాక్షుల నుంచి స్టేట్మెంట్లు నమోదు చేసిన త్రిసభ్య కమిటీ ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ సిబ్బంది, టూరిజం కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్ లక్ష్మణ రావులు ప్రమాదానికి బాధ్యులని వీరందరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది.

మృతదేహాలపై బంగారం మాయం : విశాఖపట్నంలో సింహాచలం అప్పన్న దేవస్థానంలో చందనోత్సవం రోజు (ఏప్రిల్ 30న) గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు చనిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారి మృతదేహాలపై బంగారం కనిపించడం లేదనే ఆరోపణలు వచ్చాయి. వారి ఒంటిపై ఉండాల్సిన బంగారం కనిపించకుండా పోయిందని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో విశాఖపట్నం పోలీసులు స్పందించారు. సింహాచలం చందనోత్సవం లో గోడ కూలి మృతి చెందిన మృతదేహాల పై ఉన్న బంగారం పోయింది అంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని.. చనిపోయిన వారి ఆభరణాలు తమ బంధువులు స్వయంగా అప్పగించినట్లు తెలిపారు. తప్పుడు కథనాలు, సోషల్ మీడియా లో దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన పిల్లా ఉమామహేశ్వరరావు, శైలజ, పైలా వెంకటరత్నం, గుజ్జరి మహాలక్ష్మి ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను సిమెంట్ రాళ్ల కింద నుంచి వెలికి తీసిన తర్వాత సింహాచలం ఘటన జరిగిన చోటి నుంచి అంబులెన్సుల్లో విశాఖపట్నంలోని ఐఉఊకు తరలించారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం 2:30 గంటల కల్లా బంధువులకు అప్పగించారు. అయితే సింహాచలం ప్రమాదంలో చనిపోయిన పిల్లా ఉమామహేశ్వరరావు కుటుంబానికి చెందిన బంగారం మాయమైందని ప్రచారం జరిగింది. భారీగా బంగారం కనిపించడం లేదని ప్రచారం జరుగుతోంది. దీంతో పోలీసులు స్పందించారు.. బంగారం అంశంపై క్లారిటీ ఇచ్చారు.



# స్పోర్ట్స్ న్యూస్

## రంజీల్లో ఎంట్రీ ఇవ్వనున్న విరాట్ కోహ్లీ.. అభిమానులకు బంపర్ ఆఫర్ ఇచ్చిన డీడీసీఏ..!





టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ త్వరలో చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ రంజీల్లో ఆడనున్నాడు. వరుస పరాజయాల తర్వాత బీసీసీఐ ప్రతి క్రికెటర్ దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే కెప్టెన్ రోహిత్‌తో పాటు మరికొందరు ప్లేయర్స్ రంజీల్లో పాల్గొంటున్నారు. త్వరలోనే ఢిల్లీ జట్టు రైల్వేస్‌తో చివరి మ్యాచ్ ఆడనున్నది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ బరిలోకి దిగనున్నాడు. దాదాపు 13 సంవత్సరాల తర్వాత విరాట్ దేశవాళీ క్రికెట్ ఆడనున్నారు. చివరిసారిగా నవంబర్ 2012లో ఘజియాబాద్‌లో ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్ ఆడాడు. విరాట్ డొమెస్టిక్ క్రికెట్ ఆడనున్న నేపథ్యంలో ఢిల్లీ జిల్లా క్రికెట్ అసోసియేషన్ (ఆఆఅం) ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నది. స్టేడియం వద్ద భారీగా భద్రతను పెంచడంతో పాటు స్టేడియంలో దాదాపు 10వేల మంది ప్రేక్షకులకు ఆతిథ్యం ఇవ్వబోతున్నది. ఈ మేరకు డీడీసీఏ ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నది. నార్త్ ఎండ్, ఓల్డ్ క్లబ్ హౌస్‌ను అభిమానుల కోసం తెరవనున్నది. అదనపు సీటింగ్ ఏర్పాట్లు అవసరమైతే, మిగిలిన స్టాండ్స్‌ను గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేస్తామని సంబంధిత వర్గాలు తెలిపాయి. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా రైల్వేస్ జట్టును ఢిల్లీ ఢీకొట్టనున్నది. తొలి మ్యాచ్‌లో ఘోర ఓటమి పాలైన ఢిల్లీ.. ప్రస్తుతం విరాట్ కోహ్లీపైనే ఆశలు పెట్టుకున్నది. తొలి మ్యాచ్‌లో కెప్టెన్ ఆయుష్ బదోని ఒక్కడే పర్వాలేదనిపించాడు. రిషబ్ పంత్ విఫలమయ్యాడు. తాజాగా విరాట్ కోసం జట్టుతో పాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాచ్‌ను అభిమానులు ఉచితంగా వీక్షించేలా చర్యలు తీసుకుంటున్నది. మ్యాచ్ టికెట్లను విక్రయించడం లేదని డీడీసీఏ ప్రకటించింది. జనవరి 30న మ్యాచ్ జరుగనున్నది. ఆస్ట్రేలియా పర్యటనలో చివరిదైన సిడ్నీ టెస్టులో మెడనొప్పితో విరాట్ మైదానం వీడిన విసయం తెలిసిందే. తాజాగా రైల్వేస్‌తో జరిగే మ్యాచ్‌కు అందుబాటులో ఉంటానని డీడీసీఏకు ఇప్పటికే సమాచారం ఇచ్చాడు. చాలా ఏళ్ల తర్వాత విరాట్ రంజీల్లో ఢిల్లీ తరఫున బరిలోకి దిగుతుండడంతో.. మ్యాచ్ కోసం అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. బ్యాట్‌తో పరుగుల వరద పారించి.. మళ్లీ ఫామ్‌లోకి తిరిగి వస్తాడని ఆశిస్తున్నారు.

## ఐసీసీ ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ.. ఇయాన్ చాపెల్ వ్యాఖ్యలు..!




హైదరాబాద్: అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌ను ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీగా ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్ చాపెల్ అభివర్ణించారు. ఆర్థికంగా బలంగా ఉన్న బోర్డులే తమ సొంత కార్యక్రమాలను సిద్ధం చేసుకుంటున్నాయని.. ఇది టెస్ట్ క్రికెట్ ప్రయోజనాలకు హాని కలిగిస్తుందని ఆరోపించారు. టెస్ట్ క్రికెట్ కోసం టైర్ టూ సిస్టమ్‌ను ఇప్పటికే అమలు చేయాల్సిందన్నారు. ఈఎస్‌పీఎన్‌కు కాలమ్స్ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందులో సంక్లిష్టమైన సమస్య ఉందని.. ఐసీసీ క్రికెట్‌ను నడపలేదని.. మనసు మారకపోతే ఆర్థికంగా బలమైన దేశాలు సెల్ఫ్-సర్వీస్ షెడ్యూల్‌ను రూపొందించడంలో ప్రముఖ పాత్రను కలిగి ఉంటాయన్నారు. అయితే, క్రికెట్‌లో భారత ప్రభావం, సహకారం అసమానంగా ఉందని చాపెల్ పేర్కొన్నారు. ప్రధాన సమస్య ఆర్థిక విభజేనని.. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ ధనిక దేశాలని.. క్రికెట్ సంస్థలకు పంచిన డబ్బులో ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయన్నారు. టెస్ట్ క్రికెట్‌ను రెండు విభాగాలుగా విభజించి.. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి పెద్ద జట్లు ఎక్కువ ప్రాధాన్యమున్న మ్యాచులు ఆడేలా చేయాలనే ప్రతిపాదన జరుగుతుందని.. ఏదేమైనా ఈ వ్యవస్థ చిన్న జట్లకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయన్నారు. ఫలితంగా చిన్న జట్లకు టెస్టులు తక్కువగా ఆడే అవకాశం ఉందని.. ఇది ఆటకు ప్రమాదం కలిగిస్తుందన్నారు. అలాగే, పలు ప్రమాణాలతో పదోన్నతి, బహిష్కరణ వ్యవస్థలు సైతం అమలు చేయాలన్నారు. వాస్తవానికి పరిమిత సంఖ్యలోనే జట్లు ఐదు రోజుల పాటు పోటీపడే సామర్థ్యం కలిగి ఉన్నాయన్నారు. అఫ్గానిస్తాన్, ఐర్లాండ్ అన్ని అవసరాలను తీర్చనందున టెస్ట్ క్రికెట్‌ను నిర్వహించకూడదని చాపెల్ అన్నారు. ప్రమోషన్, బహిష్కరణతో కూడిన వ్యవస్థ సాధ్యమే, కానీ జట్టు టెస్ట్ హోదా పొందాలంటే కొన్ని ప్రమాణాలు అవసరమన్నారు. ఆయా జట్లకు ఫస్ట్ క్లాస్ టోర్నమెంట్స్ ఉన్నాయా? ఐదు రోజుల మ్యాచులను నిర్వహించేం దుకు మైదానాలు ఉన్నాయా? సరైన సౌకర్యాలు ఉన్నాయా? ఆర్థికంగా స్థిరంగా ఉన్నాయా? చూడాల న్నారు. ఒక జట్టు అన్ని ప్రమాణాలు ఉంటే ఉన్నత స్థాయి ఆటను కొనసాగిస్తే టెస్ట్ క్రికెట్ హోదా మంజూరు చేయడం చట్టబద్ధమైం దన్నారు. ఇటీవల చాలా దేశాలు ఏ సహేతుకమైన ప్రమాణాలను చేరుకోలేవన్నారు. సమస్యాత్మకమైన అఫ్ఘనిస్తాన్ తమ దేశంలో టెస్ట్‌లను నిర్వహించగలదా? ఆ దేశానికి టెస్ట్ హోదా ఎందుకు అని ప్రశ్నించారు. ఐర్లాండ్‌లో టెస్టులు నిర్వహించేందుకు మైదానాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. చిన్న క్రికెట్ ఆడే దేశాలు స్వదేశంలో ఫస్ట్ క్లాస్ మ్యాచులు నిర్వహించడం అంత సులభమైన విషయం కాదన్నారు. దీనికి ఎంతో ఖర్చు అవుతుందన్నారు. టీ20 క్యాలెండర్ ప్రస్తుత షెడ్యూల్‌లో ఆటను ప్రభావితం చేస్తుందన్నారు. ఎంసీజీలో భారత్‌తో సామ్ కాన్‌స్టాస్ టెస్టు అరంగేట్రాన్ని ఉదాహరణ అని పేర్కొన్నారు. టెస్ట్ చూడడానికి వచ్చే అభిమానులు మరిన్ని టీ20 స్టయిల్ షాట్స్ చూడాలని ఆశించే స్థాయికి చేరుకుంటుందన్నారు. ఎంసీజీలో కాన్‌స్టాస్ ఇన్నింగ్స్‌కు వచ్చిన ప్రతిచర్యలు ఇది ఇప్పటికే జరుగుతున్నట్లుగా చూపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## హైదరాబాదీని క్లీన్ బౌల్డ్ చేసిన బాలీవుడ్ సింగర్..! జనై భోస్లేతో ప్రేమలో సిరాజ్..?

హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్ ప్రేమలో పడ్డట్లు తెలుస్తున్నది. ప్రముఖ సింగర్‌తో డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో ఈ వార్త తెగ వైరల్ అవుతున్నది. తాజాగా సింగర్ బర్త్ డే వేడుకల్లో సిరాజ్ పాల్గొన్నాడు. ఇద్దరు చాలా సన్నిహితంగా కనిపించడంతో వార్తలను మరింత బలం చేకూరినట్లయ్యింది. ఇక సింగర్ ఎవరో కాదు ఆశా భోస్లే మనుమరాలు జనై భోస్లే. జనై సైతం బాలీవుడ్‌లో సింగర్‌గా రాణిస్తున్నది. ఇటీవల జనై 23వ బర్త్‌డే వేడుకలను జరుపుకున్నది. బర్త్‌డే పార్టీ ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. వేడుకల్లో సిరాజ్, జనై ఇద్దరూ ఒకరినొకరు చూస్తూ నవ్వుతూ కనిపించారు. ఇద్దరూ సన్నిహితంగా ఉండడంతో ప్రేమలో ఉన్నారనే ప్రచారం జరుగుతున్నది. ఇన్‌స్టాలోనూ ఒకరినొకరు ఫాలో అవుతుండడం విశేషం. అదే సమయంలో జైన భోస్లే ఇన్‌స్టాలో ఐపీఎల్‌లో కేవలం గుజరాత్ టైటాన్స్ జట్టును మాత్రమే ఫాలో అవుతుండడం గమనార్హం. ఐపీఎల్ 2025 సీజన్‌లో మహ్మద్ సిరాజ్ గుజరాత్ తరఫున బరిలోకి దిగనున్నాడు. జెడ్డా వేదికగా జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో గుజరాత్ టైటాన్స్ ఈ హైదరాబాదీ బౌలర్‌ను రూ.12.25కోట్లకు కొనుగోలు చేసింది. సిరాజ్‌ను గుజరాత్ కొనుగోలు చేసినప్పటి నుంచి.. ఆ జట్టు ఫాలో అవుతూ వస్తున్నది. సిరాజ్‌తో ప్రేమలో ఉండడంతోనే జనై భోస్లే ఆ జట్టును ఫాలో అవుతుందని పలువురు కామెంట్స్ చేస్తున్నారు. అయితే, ఇందులో ఎంత వరకు నిజమున్నదో తెలియరాలేదు. ఈ విషయంలో క్లారిటీ రావాలంటే సిరాజ్ లేదంటే.. జనై స్పందించాల్సిందే. పుట్టిన రోజు సందర్భంగా జనై భోస్లేకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఓ యూజర్ జనైని మీరు సిరాజ్‌ను పెళ్లి చేసుకోబోతున్నారా? అని ప్రశ్నించాడు. జనై ప్రస్తుతం సింగర్‌గా కొనసాగుతుండగా.. త్వరలోనే బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నది.

## ఆస్ట్రేలియన్ ఓపెన్ విన్నర్ మళ్లీ సిన్నరే.. ఫైనల్లో చిత్తుగా ఓడిన అలెగ్జాండర్



ఆస్ట్రేలియన్ ఓపెన్ మెన్స్ సింగిల్స్ టైటిల్ ను మళ్లీ వరల్డ్ నెంబర్ 1 ఆటగాడు జెన్నిక్ సిన్నర్‌దక్కించుకున్నాడు. ఆదివారం జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ ? 2025 మెన్స్ సింగిల్స్ ఫైనల్‌లో ఇటలీ టెన్నిస్ దిగ్గజం సిన్నర్ జర్మనీ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ను చిత్తుగా ఓడించాడు. జ్వెరెవ్ 6-3, 7-6 (7-4), 6-3 తేడాతో ఓటమి పాలయ్యాడు. ఈ ఇద్దరి మధ్య ఫైనల్ పోరు 2.42 గంటలపాటు ఆసక్తికరంగా సాగింది. టోర్నీ ప్రారంభం నుంచి జోరు కనబర్చిన సిన్నర్.. ఫైనల్లోనూ అదే జోరు కొనసాగించాడు. రెండో సెట్‌లో మినహా సిన్నర్‌కు ఏ దశలోనూ జ్వెరెవ్ సరైన పోటీ ఇవ్వలేకపోయాడు. దాంతో సిన్నర్ మూడు సెట్లలోనే మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. సిన్నర్‌కు ఇది మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్. గత ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్‌తోపాటు యూఎస్ ఓపెన్ టైటిల్‌ను కూడా సిన్నర్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఈసారి కూడా ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ దక్కడంతో మొత్తం టైటిళ్ల సంఖ్య 3కు చేరింది. ఇదిలావుంటే ఈసారైనా ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ నెగ్గి తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకోవాలని భావించిన జ్వెరెవ్ ఆశలు ఆశలుగానే మిగిలిపోయాయి. 2020లో యూఎస్ ఓపెన్‌లో, గత ఏడాది ఫ్రెంచ్ ఓపెన్‌లో కూడా సిన్నర్ ఫైనల్‌కు చేరాడు. కానీ, టైటిల్ నెగ్గడంలో విఫలమయ్యాడు. మొత్తం మూడు సార్లు ఫైనల్లోకి అడుగుపెట్టినా గ్రాండ్ స్లామ్ టైటిల్ కల మాత్రం జ్వెరెవ్‌కు అందని ద్రాక్షగానే మిగిలింది.

## మహిళల అండర్-19 వరల్డ్‌కప్‌లో భారత్ జోరు.. బంగ్లాపై ఘన విజయం



మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్ (చినీఎవని జ-19 ం20 చిఅ) లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత్ జోరు కొనసాగుతోంది. భారత యువ మహిళలు వరుస విజయాల పరంపర కొనసాగిస్తున్నారు. ఇప్పటికే వరుసగా మూడు మ్యాచ్‌లలో గెలిచిన భారత్.. ఆదివారం సూపర్ సిక్స్ గ్రూప్-1లో బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్‌లో ఘన విజయాన్ని నమోదు చేసింది. ప్రత్యర్థి బంగ్లాను 8 వికెట్ల తేడాతో మట్టి కరిపించింది.ఐుందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టును భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 64 పరుగుల వద్ద కట్టడి చేసింది. బంగ్లా బ్యాటర్‌లలో సుమైయా అక్తర్ మినహా ఎవరూ పెద్దగా రాణించలేకపోయారు. ఆ తర్వాత స్వల్ప లక్ష్య ఛేదన కోసం బ్యాటింగ్‌కు దిగిన ఇండియా కేవలం 7.1 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. తెలుగమ్మాయి గొంగడి త్రిష 31 బంతులను ఎదుర్కొని 8 ఫోర్లతో 40 పరుగులు రాబట్టి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించింది. జట్టు విజయానికి చేరువైన దశలో త్రిష ఔటయ్యింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన నిక్కీ ప్రసాద్ (5 నాటౌట్) విన్నింగ్ షాట్ కొట్టింది. భారత్ తదుపరి మ్యాచ్‌లో స్కాట్లాండ్‌తో తలపడనుంది. బంగ్లా బ్యాటర్‌లలో సుమైయా అక్తర్ (21 నాటౌట్) మాత్రమే టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత బౌలర్లలో వైష్ణవీ శర్మ 3 వికెట్లు, షబ్నమ్, జోషిత, త్రిష తలా ఒక వికెట్ పడగొట్టారు.

## ఒత్తిడివల్లే సరిగా ఆడలేకపోయా.. వైఫల్యంపై నిజం ఒప్పుకున్న గిల్

మితిమీరిన ఒత్తిడి కారణంగానే తాను సరిగా ఆడలేకపోయానని, అసవరమైనన్ని పరుగులు చేయలేకపోయానని భారత బ్యాటర్ శుభ్‌మాన్ గిల్ చెప్పాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ (ఃఉ) లో తన వైఫల్యానికి గల కారణాలను గిల్ నిజాయితీగా ఒప్పుకున్నాడు. టెస్టు క్రికెట్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాలని తనపై తానే ఒత్తిడి పెట్టుకున్నానని, అందుకు తగ్గట్టుగా ఆడలేకపోవడంతో ఒత్తిడి పెరిగిపోయిందని గిల్ చెప్పాడు. ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోవడంతో ఏకాగ్రత కోల్పోయి సరిగా ఆడలేకపోయానని గిల్ తెలిపాడు. రంజీ ట్రోఫీలో కర్ణాటకతో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసిన శుభ్‌మాన్ గిల్.. ఇటీవల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో వైఫల్యం గురించి మాట్లాడాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆరు ఇన్నింగ్స్ ఆడి.. 18.60 సగటుతో గిల్ కేవలం 93 పరగులు మాత్రమే చేశారు. దాంతో అతడిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. కాగా రంజీ ట్రోఫీలో పంజాబ్



ఆటగాడు అయిన శుభ్‌మాన్ గిల్ కర్ణాటకతో జరిగిన మ్యాచ్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌లో సెంచరీ చేశాడు. అయితే ఆ సెంచరీ పంజాబ్‌ను ఇన్సింగ్స్ 207 పరుగుల ఓటమి నుంచి రక్షించకపోయినా.. గిల్ మాత్రం ఫామ్‌ను దొరకబుచ్చుకున్నాడు.

శ్రీచక్ర

బుధవారం 07 మే 2025

# ఓర్నాయనో పచ్చిఉల్లిపాయలు తింటే ఎన్ని లాభాలో, అందుకేనా అప్పట్లో పెరుగన్నం, చపాతీలతో ఎక్కువగా తినేవారా



పచ్చి ఉల్లిపాయల్ని చాలామంది తింటారు. ఎండాకాలం వచ్చిందంటే వీటి వాడకం మరింత పెరిగిపోతుంది. పెరుగన్నంలో, కూరల్లో, సలాడ్స్‌లా ఇలా ఎన్నో రకాలుగా తీసుకుంటారు. వీటిని తీసుకోవడం వల్ల బాడీలో చల్లదనం పెరుగుతుందని వీటిని ఎక్కువగా తింటారు. ఎండలు ఎక్కువగా ఉండే ఈ నెలల్లో చల్లగా ఉండి, బాడీలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ మెంటెయిన్ చేయడానికి ఉల్లిపాయలు బాగా హెల్ప్ చేస్తాయి. వీటిని తింటే ఏయే లాభాలో తెలుసుకోండి.పచ్చి ఉల్లిపాయల్లోని గుణాలు పచ్చి ఉల్లిపాయల్లో నీటిశాతం ఉంటుంది. దీని వల్ల బాడీ హైడ్రేట్‌గా, చల్లగా ఉంటుంది. ఇందులో ఎక్కువగా నీటిశాతం ఉంటుంది. దీంతో మనం తీసుకున్నప్పుడు హైడ్రేటెడ్‌గా ఉంటాం. వీటితోపాటు ఇందులో ఎసెన్షియల్ ఎలక్ట్రోలైట్స్ అయిన పొటాషియం ఉంటుంది. ఇది బాడీలో ఫ్లూయిడ్‌ని రెగ్యులేట్ చేస్తుంది. మీరు మీ డైట్‌లో ఉల్లిపాయల్ని యాడ్ చేస్తే హైడ్రేషన్ అందుతుంది. దీని వల్ల చెమట వల్ల తగ్గిన ఎలక్ట్రోలైట్స్ కూడా బ్యాలెన్స్ అవుతాయి. బరువు తగ్గడం సాధారణంగా ఉల్లిపాయల్లో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది.



కాబట్టి వీటిని చాలాసేపటి వరకూ కడుపు నిండుగానే ఉంటుంది. దీంతో ఎక్కువగా తినం. ఆకలిగా ఉండదు. ఈ కారణంగా త్వరగా బరువు తగ్గుతారు. అంతేకాకుండా, వీటిని తినడం వల్ల జుట్టు, చర్మానికి కూడా మంచిదని చెబుతున్నారు నిపుణులు, వేడి పెరగడం వల్ల వచ్చే మొటిమలు, మచ్చలు సమస్యలు రావు. జుట్టు రాలడం కూడా తగ్గుతుంది.కూలింగ్ గుణాలుఉల్లిపాయల్లో బాడీని చల్లబరిచే గుణాలు ఉన్నాయి. ఇవి బాడీ టెంపరేచర్‌ని తగ్గిస్తాయి. వేడి నుంచి ఉపశమనాన్ని కలిగిస్తాయి. మనం పచ్చి ఉల్లిపాయల్ని లేదా కొద్దిగా కుక్ చేసి తిన్నప్పుడు అవి సల్ఫర్, క్వెర్సెటిన్ వంటి కాంపౌండ్స్‌ని రిలీజ్ చేస్తాయి. ఇవి బాడీలో వేడిని తగ్గిస్తాయి. దీనికోసం ఉల్లిపాయల్ని సలాడ్స్, శాండ్‌విచెస్, చల్లని సూప్స్‌లో



వేసుకుని తీసుకోవచ్చు. దీని వల్ల సమ్మర్ హీట్ కూడా తగ్గుతుంది.జీర్ణ సమస్యలుసాధారణంగా ఎండాకాలంలో ఎక్కువగా జీర్ణ సమస్యలు వస్తుంటాయి. అరగకపోవడం, ఆకలి తగ్గడం వంటివి. అయితే, అలాంటి వాటికి ఉల్లిపాయలు చెక్ పెడతాయి. ఇందులోని డైటరీ ఫైబర్, ప్రిబయోటిక్స్, డైజెస్టివ్ ఎంజైమ్స్ అన్నీ కూడా జీర్ణ వ్యవస్థని కాపాడి హెల్దీగా ఉంచుతాయి. ఫైబర్ రిచ్ ఫుడ్స్ అయిన ఉల్లిపాయలు తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, మలబద్ధకం, గట్ హెల్త్ సరిగా ఉంటుంది. దీని వల్ల ఎండాకాలంలో వచ్చే ఇన్ఫెక్షన్స్ తగ్గుతాయి.యాంటీ ఆక్సిడెంట్స్ బాడీలో హీట్ పెరిగితే ఆటోమేటిగ్గా ఆక్సిడేటివ్ స్ట్రెస్ పెరుగుతుంది. దీని వల్ల సెల్యూలార్ డ్యామేజ్, ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది. అయితే, ఉల్లిపాయల్లోని యాంటీ ఆక్సిడెంట్స్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ కాంపౌండ్స్, విటమిన్స్ అన్నీ కూడా ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ని తగ్గిస్తాయి. రెగ్యులర్‌గా మనం ఉల్లిపాయల్ని తింటే సమ్మర్ హీట్ నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు. సన్ స్ట్రోక్ ప్రభావం తగ్గుతుంది.అయితే, మరీ ఎక్కువగా తినకూడదని గుర్తుపెట్టుకోవడం మంచిది. మోతాదు పరిమాణంలోనే ఉల్లిపాయల్ని తినాలి.

# చెరుకు లేకుండానే ఇంట్లో చెరుకు రసం తయారు చేసుకోవచ్చు, రెసెపీ ఎంత సింపులో చూడండి



ఇంట్లో కూడా చెరకు రసం తయారు చేసుకోవచ్చు. అది కూడా చెరకు లేకుండానే. వినడానికి కాస్త వెరైటీగా అనిపించినా నిజంగానే ఇంట్లోనే చెరకు రసం చేయొచ్చు. ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేసిన ఓ వీడియోలో ఈ రెసెపీ వివరించారు. నాలుగే నాలుగు పదార్థాలతో చాలా సులభంగా ఈ జ్యూస్ చేసుకోవచ్చు. దీని తయారీ విధానం ఓ సారి తెలుసుకుందాం.చెరుకు లేకుండానే ఇంట్లో చెరుకు రసం తయారు చేసుకోవచ్చు, రెసెపీ ఎంత సింపులో చూడండిఈ ఎండల వేడికి బయటకు వెళ్లామంటే శరీరంలో ఉన్న నీరంతా ఆవిరైపోతూనే ఉంటుంది. ఎన్ని నీళ్లు తాగినా సరిపోవు. బాడీని ఎప్పటికప్పుడు హైడ్రేటెడ్ గా ఉంచాల్సిందే. అలాంటప్పుడే కొబ్బరి నీళ్లు, చెరకు రసం తాగుతుంటారు చాలా మంది. వీటిలో చెరకు రసం కాస్త స్పెషల్. మనకి కావాల్సినట్టుగా చేసుకుని తాగేయొచ్చు. కొంత మంది అందులో అల్లం, నిమ్మకాయ, సబ్జా గింజలు కలుపుకుని తాగుతారు. చెరకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ శరీరాన్ని చాలా త్వరగా చల్లబరుస్తాయి. వీటిలో ఉండే పోషకాలు చాలా త్వరగా శక్తినిస్తాయి. అయితే.. ఇంట్లో కూడా చెరకు రసం తయారు చేసుకోవచ్చు. అది కూడా చెరకు లేకుండానే. వినడానికి కాస్త వెరైటీగా అనిపించినా నిజంగానే ఇంట్లోనే చెరకు రసం చేయొచ్చు. ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేసిన ఓ వీడియోలో ఈ రెసెపీ వివరించారు. నాలుగే నాలుగు పదార్థాలతో చాలా సులభంగా ఈ జ్యూస్ చేసుకోవచ్చు. దీని తయారీ విధానం ఓ సారి తెలుసుకుందాం.కావాల్సిన పదార్థాలుచెరకు లేకుండానే చెరకు రసం తయారు చేసుకోవడం చాలా సింపుల్. మన ఇంట్లో ఉండే నాలుగు పదార్థాలతోనే ఇది తయారవుతుంది. ఇందుకోసం కావాల్సినవి బెల్లం, నిమ్మకాయ, పుదీన, అల్లం. ముందుగా బెల్లంని ముక్కలుగా చేసుకోవాలి. ఆ తరవాత అల్లం చిన్న చిన్న ముక్కలుగా తరగాలి. పుదీన కొన్ని ఆకులు, నిమ్మకాయ ఓ చెక్క తీసుకోవాలి. అయితే..పుదీన మాత్రం కచ్చితంగా తాజాగా ఉండేలా చూసుకోవాలి. లేదంటే రుచిలో



తేడా వచ్చేస్తుంది. అంతే కాకుండా నిమ్మకాయ కూడా మరీ అతిగా వాడాల్సిన పని లేదు. కేవలం ఓ చెక్కలోని రసంతోనే జ్యూస్ టేస్టీగా ఉంటుంది.ఎలా తయారు చేసుకోవాలిబెల్లం ముక్కలు, అల్లం ముక్కలు, పుదీన ఆకులు అన్నీ కలిపి మిక్సీ జార్ లో వేయాలి. వీటిని బాగా మిక్సీ పట్టాలి. ఆ తరవాత అందులో నిమ్మరసం పిండాలి. మరోసారి మిక్సీ పట్టాలి. ఇది కాస్తంత పేస్ట్ లా తయారవుతుంది. అయితే ఈ జ్యూస్ ని బాగా చల్లగా తాగాలనుకుంటే ఐస్ క్యూబ్ లు వేసి మిక్సీ పట్టాలి. లేదంటే కుండలో నీళ్లు పోసినా సరిపోతుంది. మరీ ఎక్కువగా ఐస్ వాడడం కూడా మంచిది కాదు. ఈ మిశ్రమంలో చల్లని నీళ్లు పోసి బాగా మిక్సీ పట్టాలి. ఇంకాస్త రుచి కావాలనుకుంటే ఉప్పు వేయాలి. నిజానికి ఉప్పులో సోడియం ఉంటుంది. ఎక్కువ సేపు ఇది శరీరంలో నీళ్లను పట్టి ఉంచుతుంది. బెల్లం, పుదీనలోని పోషకాలు శరీరానికి అందేలా చూస్తుంది. తగినంత ఉప్పు వేసుకుని మిక్సీ పడితే సరిపోతుంది.ఎప్పుడు తాగితే మంచిదిసాధారణంగా అయితే చెరకు రసాన్ని ఉదయమే తాగితే చాలా మంచిది. జీర్ణ శక్తిని పెంచడంతో పాటు బాడీని రోజంతా హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. మలబద్ధకం, అజీర్తి, కడుపు ఉబ్బరం లాంటి సమస్యలున్న వాళ్లకు ఇది చాలా మంది ఔషధం. అయితే..ఇప్పుడు తయారు చేసుకున్న జ్యూస్ చెరకు లేకపోయినా బెల్లం ఉంది. బెల్లంలో ఉండే ఐరన్ రక్తహీనతను తగ్గిస్తుంది. అంతే కాదు. ఇది కడుపులో ఉండే డైజెస్టివ్ ఎంజైమ్స్ ని విడుదల చేస్తుంది. తద్వారా జీర్ణ శక్తిని మెరుగు పరుస్తుంది. జలుబు, దగ్గు లాంటి సమస్యలు రాకుండా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులను తగ్గిస్తాయి. ఆస్తమాని తగ్గించడంలోనూ బెల్లం మంచి మెడిసిన్ గా పని చేస్తుంది.పుదీనా ఉపయోగాలుపుదీనాతో జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. గ్యాస్, కడుపులో వికారం లాంటి వాటిని ఇది తగ్గిస్తుంది. అంతే కాకుండా నోటి దుర్వాసనను పోగొడుతుంది. దగ్గు, గొంతులో మంట లాంటి సమస్యలకు పుదీనా చాలా బాగా పని చేస్తుంది. శ్వాసకోశ నాళాలను క్లియర్ చేసి సులువుగా ఊపిరి తీసుకునేలా తోడ్పడుతుంది. అందుకే చాలా మంది పుదీనాతో టీ కూడా తయారు చేసుకుని తాగుతారు. పైగా రుచిగా ఉంటుంది కాబట్టి పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. ఇప్పుడు చెప్పిన ఈ చెరకు రసంలో పుదీనా ఆకులు ఓ నాలుగు ఎక్కువ వేసుకున్నా పరవాలేదు. మింట్ టేస్ట్ నాలుకకు తగిలితే ఒక్కసారిగా యాక్టివ్ అయిపోతారు.చెరకుతో ఎన్ని లాభాలో?చెరకులో విటమిన్స్ తో పాటు యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి ముఖ్యంగా చర్మంపై ఉన్న డెడ్ సెల్స్ ని యాక్టివ్ చేస్తాయి. చర్మం మెరిసేలా చూస్తాయి. వేసవిలో రెగ్యులర్ గా చెరకు రసం తాగితే యాక్నీ, నల్లటి వలయాలు లాంటి సమస్యలు తగ్గుతాయి. పైగా ఆక్సిడేటివ్ స్ట్రెస్ ని తగ్గించి ముఖంపై ముడతలు పడకుండా చూస్తాయి. అయితే డయాబెటిక్ పేషెంట్స్ మాత్రం చెరకు రసానికి దూరంగా ఉండడమే మంచిది. ఇది తాగిన వెంటనే షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదముంటుంది.



# కూలర్ నుంచి నీచు కంపు ఎందుకు వస్తుందో తెలుసా? కొన్ని సింపుల్ చిట్కాలతో దుర్వాసనను వదిలించుకోవచ్చు



కూలర్లు వాడటం ఓకే కానీ, దానిని సరిగ్గా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం. కూలర్లు వాడేటప్పుడు చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య ఒకటి ఉంది. అదే నీటి నుంచి వచ్చే నీచు వాసన లేదా చేపల కంపు.కూలర్ నుంచి నీచు కంపు ఎందుకు వస్తుందో తెలుసా? కొన్ని సింపుల్ చిట్కాలతో దుర్వాసనను వదిలించుకోవచ్చువేసవికాలం పీక్ స్టేజికి చేరుకుంది. ఎండలు దంచికొడుతున్నాయి. రోజు రోజుకి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. దీంతో, ఎండల వేడి నుంచి ఉపశమనం పొందడానికి ప్రజలు అనేక పద్ధతులు ఫాలో అవుతున్నారు. చాలా మంది ఇళ్లల్లో ఏసీలు, ఎయిర్ కూలర్లు వాడుతున్నారు. అయితే, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఎయిర్ కూలర్లు వాడతారు. ఎందుకంటే ఏసీలు వాడకం వల్ల కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుంది. దీంతో చాలా మంది కూలర్లకే ఎక్కువ ఓటు వేస్తారు.కూలర్లు వాడటం ఓకే కానీ, దానిని సరిగ్గా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం. కూలర్లు వాడేటప్పుడు చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య ఒకటి ఉంది. అదే నీటి నుంచి వచ్చే నీచు వాసన లేదా చేపల కంపు. ఈ వాసనను తట్టుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. చల్లటి గాలి నుంచి ఈ వాసన ఎందుకు వస్తుంది, ఎలా దీనికి చెక్ పెట్టాలో తెలుసుకుందాం.నీచు కంపు ఎందుకు వస్తుంది?× కూలర్‌ని సరిగ్గా క్లీన్ చేయకపోవడం× కూలర్‌లో మురికి నీరు పేరుకుపోవడం× కూలర్ ప్యాడ్లలో మురికి పేరుకుపోవడం× నీరు ఎక్కువ సేపు ఉండటం వల్ల ఫంగస్ పేరుకుపోతుంది. ఈ ఫంగస్ వల్ల కూడా దుర్వాసన వస్తుంది. పైన చెప్పిన కారణాల వల్ల కూలర్ల నుంచి నీచు కంపు ఎక్కువగా వస్తుంది. ఈ వాసనను ఎలా తొలగించుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.కూలర్‌ని క్లీన్ చేయడంచాలా మంది కూలర్‌ని క్లీన్ చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ నిర్లక్ష్యం వల్లే నీచు కంపు వస్తుంది. అందుకే కూలర్‌ని క్రమం తప్పకుండా శుభ్రం చేయండి. చాలా సార్లు కూలర్ ట్యాంక్, కూలింగ్ ప్యాడ్లలో పేరుకుపోయిన మురికి కూడా దుర్వాసనను కలిగించడం ప్రారంభిస్తుంది. ఈ దుర్వాసనను తొలగించడానికి, ప్రతి 10–15 రోజులకు కూలర్‌లోని వాటర్‌ని ఖాళీ చేసి ట్యాంక్‌ని శుభ్రం చేయండి. అంతేకాకుండా కూలింగ్ ప్యాడ్లను కూడా క్లీన్ చేయండి.వెనిగర్ వాడకంవెనిగర్ దుర్వాసనతో పాటు, బ్యాక్టీరియాను చంపే సాధనంగా పనిచేస్తుంది. కూలర్ నుంచి వచ్చే దుర్వాసనను తొలగించడానికి వెనిగర్ బెస్ట్ ఆప్షన్. ఇందుకోసం కూలర్ ట్యాంక్‌లో 1 కప్పు వెనిగర్ వేసి 30 నిమిషాలు అలాగే ఉంచండి. ఇది కాకుండా నీరు, వెనిగర్ సమాన మొత్తంలో తీసుకొని కూలర్ లోపలి భాగాన్ని శుభ్రం చేయండి.బేకింగ్ సోడా బేకింగ్ సోడా వాసనను గ్రహించడంలో సాయపడుతుంది. కూలర్ నుంచి వచ్చే వాసనను తొలగించడానికి బేకింగ్ సోడాను ఉపయోగించండి. ఇందుకోసం కూలర్ ట్యాంక్‌లో 2–3 చెంచాల బేకింగ్ సోడా కలిపి కొన్ని గంటలు అలాగే ఉంచండి. ఆ తరువాత, ట్యాంక్‌ని బాగా క్లీన్ చేసుకోండి.నిమ్మకాయ లేదా ఏదైనా సుగంధ ద్రవ్యాల నూనెకూలర్ నుంచి వాసనను తొలగించడానికి నిమ్మకాయ లేదా సుగంధ నూనెను ఉపయోగించవచ్చు. లవంగాల నూనె, పుదీనా నూనె, లావెండర్ నూనె ఇలా ఏదైనా ఒక ఆయిల్ వాడుకోవచ్చు. నిమ్మకాయతో పాటు ఈ నూనెలు దుర్వాసనను తొలగించడంలో సాయపడతాయి. ఈ రెమెడీ కోసం చల్లటి నీటిలో కొన్ని చుక్కల నిమ్మరసం లేదా ఈ రెమెడీని ప్రయత్నించడానికి, చల్లటి నీటిలో కొన్ని చుక్కల నిమ్మరసం లేదా లావెండర్ నూనె జోడించండి. ఇలా చేయడం వల్ల నీచు కంపు పోతుంది.నీటిని రెగ్యులర్‌గా మార్చండి చాలా మంది కూలర్‌ని వాడేటప్పుడు చేసే పొరపాటు ఇదే. కూలర్‌లో నిల్వ చేసిన పాత నీరును మార్చకుండానే కొత్త నీరు పోస్తుంటారు. దీంతో నిలిచిన నీరు బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. బ్యాక్టీరియా, ఫంగస్ పెరగడం వల్ల ఆ నీటి నుంచి నీచు కంపు కొడుతుంది. అందుకే నీటిలో బ్యాక్టీరియా పెరగకుండా ఉండాలంటే ప్రతి రెండు–మూడు రోజులకు ఒక సారి కూలర్‌లోని నీటిని మార్చండి.

# ఇంట్లో నిమ్మ చెట్టు త్వరగా పెరిగి కాయలు కాయాలంటే కొన్ని ఫాలో అవ్వండి, పెద్ద కష్టమేం కాదు



నిమ్మకాయలు.. సీజన్‌తో సంబంధం లేకుండా ప్రతి సీజన్‌లోనూ పనికొచ్చే కాయలే నిమ్మకాయలు. వీటి రసాన్ని ఉదయాన్నే గోరువెచ్చని నీటితో కలిపి తాగడం దగ్గర్నుంచీ ఎన్నో లాభాలుంటాయి.నిమ్మకాయలు ప్రతి రోజూ మనం ఏదో రకంగా వాడుతూనే ఉంటాం. ఉదయాన్నే నీటిలో కలిపి తాగడం దగ్గర్నుంచీ, లెమన్ రైస్, రసం చేయడం వంటివే కాకుండా అందుకోసం ఫేస్‌ప్యాక్స్, హెయిర్ ప్యాక్స్‌లో కూడా కలపడం.. ఇలా చాలరకాలుగా వాడతాం. ఇక ఎండాకాలంలో అయితే, వీటి వాడకం మరింత పెరిగిపోతుంది. బయటికెళ్లొచ్చాక చల్లని నీటిలో కాస్తా నిమ్మరసం, పంచదార, ఉప్పు వేసి తాగితే పోయిన ఎనర్జీ అంతా గుటకగుటకతో మళ్లీ మన బాడీలోకి వచ్చి చేరినట్లుగా అనిపిస్తుంది. అందుకే, ఎండాకాలంలో నిమ్మకాయలకి గిరాకీ ఎక్కువ. దీంతో బయట ఎక్కువగా దొరకవు. అయితే, వీటిని ఇంట్లోనే త్వరగా ఎలా పెంచాలో తెలుసుకుని మన ఇంట్లోనే పెంచుకుంటే బయట అవసరం లేదు కదా.నీరు అదే విధంగా, నిమ్మచెట్లకి నీరు అనేది చాలా ముఖ్యం. ముఖ్యంగా అది నాటిన కొన్ని రోజుల వరకూ రెగ్యులర్‌గా నీరు పోయండి. ఎండాకాలంలో దీని అవసరం మరింత ఎక్కువగా ఉంటుంది. అలా అని నీరు నిలిచే చోట చెట్టును నాటడం, ఎక్కువగా నీరు పోయడం కూడా మంచిది కాదు.ఎండ అన్నీ మొక్కల్లా కాకుండా నిమ్మచెట్లకి ఎండ పుష్కలంగా తగలాలి. కనీసంలో కనీసం 8 గంటలైనా ఎండతగిలేలా చూడండి. నీడలేకుండా చూసుకోండి. దీని వల్ల పెరుగుదల ఆగిపోకుండా ఉంటుంది. పండ్లు కూడా చక్కగా కాస్తాయి. నిమ్మ చెట్లు వేడి ప్రదేశంలోనే పెరుగుతాయి. వాటి వేళ్లు పెరిగేందుకు 70 లేదా 80 డిగ్రీల వేడి అవసరం.ఎరువులు మొక్కలు చిన్నగా ఉన్నప్పుడే అవసరమైన ఎరువులు వేయాలి. మూడు నెలలకోసారి సేంద్రియ ఎరువు వాడాలి. ఇంట్లోనే కంపోస్ట్ తయారుచేసి వాడొచ్చు. దీని వల్ల మొక్క



ఎదుగుదలకి కావాల్సిన పోషకాలు అంది చక్కగా మొక్క పొడుగ్గా పెరుగుతుంది. తెగుళ్లు, వ్యాధుల రాకుండా చర్యలు తీసుకోవాలి. సహజ సిద్ధమైనవే వాడే ప్రయత్నం చేయండి. వేపనూనె, పురుగు మందు సబ్బు వాడండి.నాటడంముందుగా ఈ నిమ్మ మొక్కని ఇసుక కలిసిన మట్టినేలలో నాటాలి. చుట్టూ కొద్ది దూరం వరకూ ఏ చెట్టు లేకుండా విశాలంగా ఉండే ప్లేస్‌లోనే ఉంచాలి. ఒకవేళ అదే కుండీల్లో పెంచాలనుకుంటే మట్టిలో కాస్తా కంపోస్ట్ కలపాలి.

శ్రీచక్ర





# సినిమా



## తండ్రి 400 అయితే తనయుడు 40!



మాలీవుడ్ స్టార్ మమ్ముట్టి నటుడిగా ఇప్పటికే 400 సినిమాలు పూర్తి చేసారు. ఐదు దశాబ్దాల కెరీర్ లో మమ్ముట్టి ట్రాక్ రికార్డు ఇది. నటుడిగా మూడు షిఫ్టులు పనిచేయడంతోనే ఇది సాధ్యమైంది. 1971లో మమ్ముట్టి కెరీర్ మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ నిరంతరం పనిచేస్తూనే ఉన్నారు. మమ్ముట్టి వయసు ఏడు పదులు దాటినా ఇప్పటికీ అంతే యాక్టివ్ గా సినిమాలు చేస్తున్నారు. మలయాళంతో పాటు తమిళం, తెలుగు భాషల్లో సైతం సినిమాలు చేసిన లెజెండ్. ఆయనకు పోటీగా కంప్లీట్ స్టార్ మోహన్ లాల్ కూడా 400 సినిమాలకు అతి చేరువలో ఉన్నారు. అయితే మమ్ముట్టి తనయు డు దుల్కర్ సల్మాన్ కూడా అప్పుడే 40 సినిమాలు పూర్తి చేసాడు. 13 ఏళ్ల కెరీర్ లోనే 40 సినిమాలు పూర్తి చేసాడు. 2012లో 'సెకెండ్ షో' చిత్రంతో లాంచ్ అయ్యాడు. అటుపై ఎక్కడా ఇంత వరకూ గ్యాప్ తీసుక ోకుండా పనిచేసాడు. తెలుగులో 'సీతారామం' సినిమాతో లాంచ్ అయ్యాడు. ఈ సినిమా తర్వాత టాలీవుడ్ లో అతడి రేంజ్ మారి పోయింది. మలయాళ నటుడైనా తెలుగు నటుడిగా ఇక్కడ ఆడియన్స్ ఆయన్ని ఆరాధించడం మొదలు పెట్టారు. 'లక్కీ భాస్కర్' తో మరింత రీచ్ అయ్యాడు. ఈ రెండు విజయాలు దుల్కర్ ని తెలుగు నటుడిని చేసేసాయి. ప్రస్తుతం సొంత భాషలో కంటే తెలుగులోనే సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాడు. 'ఆకాశంలో ఒక తార' అంటూ ఓ సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఇక దుల్కర్ 40వ సినిమా ఏది అంటే 'ఐయామ్ గేమ్'. ఈ చిత్రంలో హీరోగా నటిస్తూ తానే స్వయంగా నిర్మిస్తున్నాడు. నహాస్ ఇదాయత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే తిరువనంతపురంలో ప్రారంభమైన చిత్రం దుల్కర్ కెరీర్ లోనే తొలి భారీ బడ్జెట్ చిత్రంగా తెరకెక్కుతుంది. ఇది భారీ యాక్షన్ థ్రిల్లర్ అని సమాచారం.

## నా టార్గెట్ అదే



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణరంగంలోకి అడుగుపెట్టి నిర్మించిన మొదటి సినిమా శుభం. ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ సినిమాకు వివేక్ సాగర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో మ్యూజిక్ అందిస్తున్నాడు. శుభం సినిమా మే 9న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర యూనిట్ ఆదివారం వైజాగ్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించి తమ సినిమా గురించి పలు విషయాలను షేర్ చేసుకున్నారు.వైజాగ్ వచ్చిన ప్రతీసారీ సినిమా బ్లాక్ బస్టర్ అవుతోంది. వైజాగ్ లో ఫ్యాన్స్ ను చూసి నిజమైన ప్రేమేంటో అర్థమైందన్న సమంత, డైరెక్టర్ ప్రవీణ్ ఎనర్జీ చూసి అంతా మర్చిపోయానని, నిర్మాతగా ఓ కొత్త ఆలోచనతో తాను శుభం అనే సినిమాను స్టార్ట్ చేశానని, కొత్త కథల్ని చేసి అందరినీ అలరించాలనే ఉద్దేశంతోనే నిర్మాతగా మారానని, అదే తన టార్గెట్ అని సమంత చెప్పింది. తెలుగులో ఇంతవరకు ఇలాంటి హారర్, కామెడీ జానర్ లో సినిమాలు రాలేదని, సమంత లాంటి వాళ్లు లేకపోతే శుభం ఇక్కడి వరకు వచ్చి ఉండేది కాదని, ఎప్పుడైనా రైటర్స్ వల్లే సినిమా నిలబడుతుందని, ఈ సినిమాకు వసంత్ మంచి కంటెంట్ ఇచ్చారని, ఈ సినిమాను ఫస్ట్ షో చూసిన వాళ్లు ఎంతో లక్కీ అని, రిలీజయ్యాక సినిమా గురించి ప్రతీ ఒక్కరూ చాలా గొప్పగా మాట్లాడుకుంటారని, శుభం బ్లాక్ బస్టర్ గా నిలుస్తుందని డైరెక్టర్ ప్రవీణ్ కంద్రేగుల అన్నారు. డైరెక్టర్ ప్రవీణ్‌ది చిన్న పిల్లల మనస్తత్వం అని, అతనికి సినిమాపై ఎంతో ప్యాషన్ ఉందని, సీరియల్స్ ని అందరూ తక్కువ చేసి మాట్లాడుతుంటారు. దాన్నే శుభంలో హార్రర్ గా మలిచామని, ఈ సినిమాను కుటుంబ సమేతంగా చూడొచ్చని, మే 9న రిలీజ్ కానున్న శుభం మంచి హిట్ అవుతుందని రైటర్ వసంత్ అన్నారు. వైజాగ్ లో షూటింగ్ చేసి వెళ్లాక చాలా బాధగా ఉంటుందని, వైజాగ్ ను వదిలి వెళ్లాలనిపించదని, వైజాగ్ లో షూట్ చేసిన సినిమాలన్నీ హిట్ అవుతుంటాయని, తాను చదివిన కాలేజ్ లో సమంతకు స్పెషల్ క్రేజ్ ఉండేదని, ఆమెంతో కష్టపడుతుంటారని, ఆమె ఎంతో నమ్మకంతో శుభంను నిర్మించారని, ఈ సినిమా ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటుందని యాక్టర్ చరణ్ అన్నాడు. ంశ్రీబనీ ఖీవజీట – సమంత వైజాగ్ సెంటిమెంట్... హిట్ ఖాయం సమంత ఎంతో ధైర్యం చేసిన శుభం సినిమాను నిర్మించి, ఎంతో మంది కొత్తవారిని ఇండస్ట్రీకి పరిచయం చేసి మాతగా మారారని, ఈ సినిమాలో కూడా ఆమె మాతాజీ పాత్రలోనే కనిపిస్తారని, ఈ సినిమా వల్ల ఎంతో మంది మంచి స్నేహితులు దొరికారని, 9వ తేదీన రానున్న శుభం అందరూ చూడదగిన సినిమా అని శ్రీనివాస్ గవిరెడ్డి అన్నారు. శుభం సినిమాతో తమకెంతో మంచి అవకాశం దొరికిందని, డైరెక్టర్, నిర్మాత తమనెంతో బాగా చూసుకున్నారని, టీమ్ మొత్తం ఫ్రెండ్స్ లా అయ్యామని, శుభం కథ చాలా బావుంటుందని, ఇంత మంచి ప్రాజెక్టులో భాగమైనందుకు ఆనందంగా ఉందని, మే 9న రిలీజ్ కానున్న సినిమా అందరినీ అలరిస్తుందని శ్రావణి లక్ష్మి, శ్రియా కొంతం, షాలిని తెలిపారు.

## ఫస్ట్ డే ఈ సినిమా చూసేవాళ్ళు లక్కీ

స్టార్ హీరోయిన్ సమంత.. ఓవైపు నటిగా.. మరో వైపు నిర్మాతగా రాణిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె మా ఇంటి బంగారం, రక్త్ బ్రహ్మాండ్ ప్రాజెక్టుల్లో యాక్ట్ చేస్తున్నారు. అదే సమయంలో తాను నిర్మించిన శుభం మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. టాలీవుడ్ లక్కీ డేట్ మే9న ఆ సినిమా రిలీజ్ కానుంది. ఫేమస్ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ స్ట్రీమింగ్ అవుతున్న సినిమా బండి మూవీతో మంచి గుర్తింపు సంపాదించుకున్న ప్రవీణ్ కంద్రేగుల శుభం సినిమాకు దర్శకత్వం వహించారు. సినిమాలో కొత్త వాళ్లే నటించారు. సామ్ తక్కువ బడ్జెట్ తో నిర్మిస్తూ నటించారు కూడా. అయితే ఇప్పుడు డైరెక్టర్ స్పీచ్ కోసం సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. మేకర్స్ రీసెంట్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించగా, అప్పుడు ప్రవీణ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటి వరకు తెలుగులో శుభం లాంటి మూవీ రాలేదని ఆయన తెలిపారు. మూవీ చూసి అంతా కచ్చితంగా కన్నీళ్లు పెట్టుకుంటారని అన్నారు. ఇలాంటి హారర్ కామెడీని తెలుగు ప్రేక్షకులు ఫస్ట్ టైమ్ విట్నెస్ చేస్తారని తెలిపారు. అదే సమయంలో శుభం మూవీని మార్నింగ్ షోలో చూసేవాళ్లు లక్కీ అని తెలిపారు. లేకుంటే టాక్ స్ప్రెడ్ అయ్యి వీకెండ్ లో అందరూ ఏంటి ఈ సినిమా అంటూ మాట్లాడుకుంటారని చెప్పారు. అంతే కాదు.. వైజాగ్ పై ప్రమాణం చేస్తున్నానని వ్యాఖ్యానించారు. దీంతో ఈవెంట్ కు వచ్చిన వారితోపాటు అంతా షాక్ అయ్యారు. అయితే సినిమా కోసం ప్రమోషన్స్ లో మేకర్స్ గొప్పగా మాట్లాడడం కామనే. కానీ మూవీ సూపర్ హిట్ అయితే ఆయా కామెంట్స్ కు విలువ ఉంటుంది. లేకపోతే లేనిపోని విమర్శలు వస్తాయి.





## ఏడిపించిన ముమైత్... 15 రోజులు కోమా

తెలుగు ప్రేక్షకులకు ముమైత్ ఖాన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఈతరం ప్రేక్షకులు ముమైత్‌ను టీవీలో చూస్తూ ఉంటే, పదేళ్ల క్రితం వరకు ఆమె సినిమాల్లో ఏ రేంజ్‌లో సందడి చేసిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టాలీవుడ్‌లో పెద్ద హీరోల సినిమాల్లో ప్రత్యేక పాటల్లో నటించి మెప్పించిన ముమైత్ ఖాన్ కొన్ని హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాల్లోనూ నటించడం ద్వారా టాలీవుడ్‌లో మంచి గుర్తింపు దక్కించుకుంది. అప్పట్లో సోషల్ మీడియా కాస్త తక్కువ కావడంతో సినిమా ఆఫర్లు తగ్గిన వెంటనే ఈ అమ్మడిని జనాలు మెల్లగా మరచిపోతూ వస్తున్నారు. సినిమాల్లో మాత్రమే మొన్నటి వరకు కనిపిస్తూ వచ్చిన ముమైత్ ఇప్పుడ టీవీల్లో ప్రముఖంగా కనిపిస్తోంది. కొన్ని సంవత్సరాల క్రితం తెలుగు బిగ్‌బాస్ లో పాల్గొన్న ముమైత్ ఖాన్ కొన్నాళ్ల పాటు సినిమా ఇండస్ట్రీతో పాటు, బుల్లి తెరకు దూరంగా ఉంది. ఆమె కొన్ని వివాదాల కారణంగా వార్తల్లో నిలిచింది. కాని ఒకానొక సమయంలో పూర్తిగా సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. ఆ సమయంలో ముమైత్ ఆరోగ్యం సరిగా లేదని తెలుస్తోంది. అనారోగ్య సమస్యల కారణంగా పూర్తిగా ఇండస్ట్రీకి దూరం అయిన ముమైత్ ఖాన్ ఇప్పుడు బుల్లి తెర ద్వారా రీ ఎంట్రీ కి సిద్దం అయింది. ముమైత్ ఖాన్ ప్రస్తుతం ఒక డాన్స్ షో కి జడ్జ్‌గా వ్యవహరిస్తోంది. ఆ సమయంలో తన కెరీర్‌కి సంబంధించిన విషయాలను, తన ఇతర విషయాలను గురించి ప్రముఖంగా మాట్లాడుతూ వచ్చింది. తాజా ఎపిసోడ్‌లో ముమైత్ ఖాన్ మాట్లాడుతూ తన ఆరోగ్యం పై షాకింగ్ వ్యాఖ్యలు చేసింది. ఇంట్లో ఒక సందర్భంలో డాన్స్ చేస్తున్న సమయంలో కాలు స్లిప్ అయ్యి పడి పోవడంతో మొదడులోని నరాలు కట్ అయ్యాయి. ఆ సమయంలో బతకడమే కష్టం అన్నారట. 15 రోజుల పాటు కోమాలో ఉన్నాను. ఆ సమయంలో ఏం జరిగింది అనేది తెలియదు. పదిహేను రోజుల తర్వాత కోమా నుంచి బయటకు వచ్చానని చెబుతూ ఉంటారు. సర్జరీ చేసిన తర్వాత కొంత మెమోరీ కూడా లాస్ అయింది. చాలా విషయాలను గుర్తు పెట్టుకోవడానికి ఇబ్బందిగా ఉంటుంది. కొన్ని విషయాలను గుర్తు తెచ్చుకోవడంకు చాలా కష్టపడుతూ ఉంటాను అంది. హిట్ ఖాయం ముమైత్ ఇప్పటికీ తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటుందట. తన తలలో ఇప్పటికీ 9 వైర్లు ఉన్నాయని ముమైత్ చెప్పింది. చాలా యాక్టివ్‌గా కనిపిస్తూ, నవ్వుతూ నవ్వించే ముమైత్ వెనుక ఇంత కథ ఉందా అని చాలా మంది షాక్ అవుతూ ఉన్నారు. షో లో చాలా మంది ముమైత్ ఆ విషయాలు చెబుతూ ఉంటే కన్నీళు పెట్టుకున్నారు. ఆమె ఏడవడం తో పాటు, అందరినీ ఏడిపించింది. ఆపరేషన్ తర్వాత చాలా మారినట్లుగా ఆమె చెప్పుకొచ్చింది. తన అందం కూడా చాలా తగ్గిందని, ఫిజికల్‌గా మెంటల్‌గా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ముమైత్ ఆవేదన వ్యక్తం చేసింది. సినిమా ఇండస్ట్రీలో ముమైత్ రీ ఎంట్రీకి ప్రయత్నాలు చేస్తున్నా అది సాధ్యం అయ్యేలా లేదు. ప్రస్తుతానికి బుల్లితెరపై సందడి చేస్తూ ఉంది.



## తమిళంలో హిట్.. తెలుగులో ఫట్.. మరీ అంత తేడానా!

కోలీవుడ్ కు చెందిన అనేక మంది హీరోల సినిమాలు.. తెలుగులో కూడా ఎప్పటికప్పుడు రిలీజ్ అవుతుంటాయి. అదే సమయంలో అక్కడి హీరోల్లో చాలా మందికి టాలీవుడ్ లో స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉంది. వారి సినిమాలు వస్తున్నాయంటే చాలు.. ఎంతో వెయిట్ చేస్తుంటారు. థియేటర్లలో ఫస్ట్ డే చూడాలని సిద్ధమవుతుంటారు. అయితే కొంతకాలంగా కోలీవుడ్ సినిమాలు తేలిపోతున్నాయని చెప్పాలి. ముఖ్యంగా తెలుగు సినీ ప్రియులను మెప్పించలేకపోతున్నాయి. ఒకప్పుడు దేశంలోనే టాప్ ఇండస్ట్రీగా పేరుగాంచిన తమిళ చిత్రసీమ నుంచి వస్తున్న సినిమాలు అలరించలేకపోతున్నాయి. కానీ కోలీవుడ్ లో ఆయా చిత్రాలు సూపర్ హిట్స్ గా నిలుస్తున్నాయి. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు కూడా రాబడుతున్నాయి. రొటీన్ మాస్ మసాలా మూవీస్ అయినా అక్కడ అదరగొడుతున్నాయి. రీసెంట్ గా రెండు సినిమాల విషయంలో అదే జరిగింది. గత నెలలో కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్.. గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఆ సినిమా తెలుగులో సాధారణ చిత్రంగా నిలిచింది. అదే తమిళంలో మంచి వసూళ్లను రాబట్టింది. పలు రికార్డులు కూడా క్రియేట్ చేసింది! ఇప్పుడు సూర్య రెట్రో మూవీ కూడా అదే కోవలోకి వెళ్తోంది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించిన ఆ సినిమాపై తెలుగు ప్రేక్షకులు భారీ హోప్స్ పెట్టుకున్నారు. మూవీ అలరిస్తుందని అనుకున్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**